TIMES OF VARTHA (11-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/11/2025 6:13 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ శనివారం, 11 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 159 పేజీలు 09 వెల : 6/-


## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అలంకరణ



9లో..

## ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ



6లో..

# అర్హులందరికీ 'రైతు భరోసా'

## 26 తర్వాత ఆకస్మిక తనిఖీలు చేస్తా : సీఎం రేవంత్‌రెడ్డి

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఈ నెల 26 నుంచి 4 ప్రతిష్ఠాత్మక పథకాలు
- 24 లోగా గ్రామ సభలను నిర్వహించాలి
- భూమిలేని కూలీలకు 'ఆత్మీయ భరోసా'
- గతంలోని అర్హతలతోనే కొత్త రేషన్ కార్డులు
- ముందుగా అత్యంత పేదలకు ఇందిరమ్మ ఇళ్లు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : జిల్లాల కలెక్టర్ల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లడంలేదని, ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయాలనుకుంటున్నారని తప్పుబట్టారు. ఇది మంచి పద్ధతి కాదని, వారు మారాలని, ఇక నుంచైనా క్షేత్రస్థాయికి వెళ్లాలని సూచించారు. ఐఏఎస్ అధికారి జిల్లా కలెక్టర్‌గా పనిచేయడం ఓ మధురానుభూతి అని చెప్పారు. "ఒకవేళ ఎవరికైనా కలెక్టర్‌గా పనిచేయడం ఇష్టం లేకపోతే చెప్పండి.. వేరేచోట పోస్టింగ్ ఇస్తా" అని అన్నారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో ముఖ్యమంత్రి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ప్రత్యేకంగా కొన్ని సూచనలు చేశారు. "గతంలో ఉమ్మడి జిల్లాలుగా ఉన్నప్పుడు ఒక జిల్లాకు వెళ్లాలన్నా, ఏదైనా తండాలు, మారుమూల ప్రాంతాలకు వెళ్లి రావాలన్నా కనీసం రెండు రోజుల సమయం పట్టేది. ఇప్పుడు ఆ సమస్య లేదు.. ఏ జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లి రావాలన్నా రెండు, మూడు గంటల్లో తిరిగి వచ్చే అవకాశాలున్నాయి. కలెక్టర్లు అందరూ జిల్లాల్లో పర్యటనలు చేయాలి. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకుని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలి" అని సీఎం రేవంత్ అన్నారు. మహిళా ఐఏఎస‌లతోపాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టళ్లను సందర్శించాలని, అక్కడే రాత్రి బస చేసి.. విద్యార్థుల అవసరాలను, సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. వారి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని, వారి పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అవుతుందని అన్నారు. ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. ఇటీవల కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశారంటూ అన్ని జిల్లాల కలెక్టర్లను అభినందించారు.

26 నుంచి ఆ నాలుగు పథకాలు..

మిగతా 9లో..



# బెనిఫిట్ షోలు రద్దంటూ.. స్పెషల్ షోకు అనుమతులా?

**'గేమ్ చేంజర్' అదనపు షోలు, టికెట్ల రేట్ల పెంపునకు ఎలా అనుమతిస్తారు?**

**తెల్లవారు జామున 4 గంటలకు ప్రత్యేక ప్రదర్శనలు అవసరమా..?**

**పునఃసమీక్షించాలంటూ హోంశాఖ ముఖ్య కార్యదర్శికి హైకోర్టు ఆదేశాలు**

**ఇకనైనా సర్కారు కళ్లు తెరవాలంటూ వ్యాఖ్య**

సినిమా బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు, టికెట్ల రేట్ల పెంపు అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. గేమ్ చేంజర్ సినిమాకు తెల్లవారుజామున 4 గంటలకు స్పెషల్ షోతోపాటు అదనపు షోలు వేయడానికి, టికెట్ల రేట్లు పెంచుకోవడానికి అనుమతినిస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన మెమోను పునఃసమీక్షించి మళ్లీ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. పుష్ప-2 సినిమా తొక్కిసలాట నేపథ్యంలో బెనిఫిట్ షోలకు అనుమతివ్వబోమని చెప్పి స్పెషల్ షో పేరిట అనుమతివ్వడాన్ని తప్పుబట్టింది. అలాగే ఏ నియమ నిబంధనల ఆధారంగా టికెట్ రేట్లు పెంచారని నిలదీసింది. తాము ఇచ్చే ఆదేశాలతో ప్రభుత్వం కళ్లు తెరవాలని వ్యాఖ్యానించింది. అసలు రాత్రి 12 గంటల తర్వాత సినిమాలను, పబ్బులను నిషేధించాలని.. 16 ఏళ్ల లోపు పిల్లలు సినిమాలకు అనుమతించకుండా రూల్స్ తేవాలని పేర్కొంది. బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వమని పేర్కొంటూనే గేమ్ చేంజర్ సినిమాకు అదనపు షోల ప్రదర్శనకు, టికెట్ల రేట్ల పెంపునకు

మిగతా 9లో..

# సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రమాదానికి గురైన ట్రావెల్స్ బస్సు
- రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు
- మంచు కురుస్తుండగా అతివేగంగా వచ్చిన బస్సు
- ఐదుగురు వలస కూలీల మృత్యువాత... మృతుల్లో దంపతులు
- 10 మందికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం
- మృతులంతా ఒడిశా రాష్ట్రానికి చెందిన వారే



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తెల్లవారుజామున మంచు కురుస్తూ నిర్మానుష్యంగా ఉన్న జాతీయ రహదారి ఒక్కసారిగా రక్తసిక్తమైంది. టైరు పేలి రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారీని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనలో ఐదుగురు కూలీలు అక్కడికక్కడే మృతిచెందగా, 10మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో భార్యాభర్తలు, ఓ మహిళ, వృద్ధుడు, డ్రైవర్ ఉన్నారు. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. శుక్రవారం తెల్లవారుజామున సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలోని ఐలాపురం గ్రామ స్టేజీ సమీపంలో ఖమ్మం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్ఐ వల్లపు మహేశ్వర్ తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రం కోరాపూట్ జిల్లాకు చెందిన 32మంది హైదరాబాద్‌లో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు. పనులు ముగియడంతో రెండు నెలల క్రితం వారు సొంత రాష్ట్రానికి వెళ్లారు. హైదరాబాద్‌లోని కోఠి, జీడిమెట్ల ప్రాంతాల్లో పనులు ప్రారంభం కావడంతో భవన నిర్మాణ పనులు చేయడానికి తిరిగి గురువారం ఉదయం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన ఓ ట్రావెల్ బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరారు.

### మంచు కురిసె... అతివేగం...

మొత్తం 800కిలోమీటర్ల ప్రయాణం కాగా 12గంటల్లో హైదరాబాద్ చేరుకోవాల్సి ఉంది. బస్సు నడిపేందుకు ఇద్దరు డ్రైవర్లు ఉన్నారు. ఒడిశా నుంచి ఛత్తీస్‌ఘడ్ వరకు ఒక డ్రైవర్ వాహనం నడపగా, ఛత్తీస్‌ఘడ్ నుంచి సునిల్ గోర్ధ వాహనం నడుపుతున్నాడు. మరో రెండున్నర గంటల్లో హైదరాబాద్ చేరుకోవల్సి ఉండగా, బస్సు ఖమ్మం జిల్లా దాటి సూర్యాపేట జిల్లాకు చేరుకుంది. చివ్వెంల మండల పరిధిలోని ఐలాపురం గ్రామ స్టేజీ వద్ద జాతీయ రహదారి పక్కన ఓ ఇసుక లారీ టైర్ పేలటంతో పక్కన నిలిపి ఉంచాడు. అదే సమయంలో మంచు కురుస్తుండటంతో, 10 నిమిషాల అనంతరం అదే దారిలో వచ్చిన ట్రావెల్స్ బస్సు డ్రైవర్ వెనుకనుంచి లారీని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందగా, వెనుకగా ఉన్న సీట్లలో కూర్చున్న ప్రయాణికులు చెల్లాచెదురయ్యారు. ఈ ప్రమాదంలో ఒడిశా రాష్ట్రం కోరాపుట్‌కు చెందిన దంపతులు రూపు హరిజన్(51), సూల హరిజన్(46), సునమణి హరిజన్(61), ప్రత్యుష్ ప్రభాత్ హరిజన్(17), నబరంగపూర్ జిల్లాకు చెందిన లహరికన్ని గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ సునిల్ గోర్ధ(37) మృతిచెందారు. మరో 10మందికి గాయాలుకాగా, వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. రోడ్డు ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బస్సులో ఇరుక్కున్న ఐదుగురి మృతదేహాలను బయటికి తీయించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. బస్సులో ఉన్న 17మంది ప్రయాణికులు మృతదేహాలను, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించే సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ ప్రమాదంతో అక్కడ గంటకు పైగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సూర్యాపేట డీఎస్పీ రవి ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. రెండు వాహనాలను ప్రొక్లెయినర్ల సహాయంతో పక్కకు తొలగించారు. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల సంబంధీకుడు తల్వాడ లాభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వల్లపు మహేశ్వర్ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### డ్రైవర్ల నిర్లక్ష్యమే కారణమా?

ట్రావెల్ బస్సు-లారీని ఢీకొన్న ప్రమాదంలో రెండు వాహన డ్రైవర్ల నిర్లక్ష్యం ఉందని అధికారులు భావిస్తున్నారు. టైరు పేలడంతో లారీని రోడ్డు పక్కకు నిలిపే సమయంలో లారీ డ్రైవర్ ఎలాంటి జాగ్రత్తలు పాటించలేదని తెలుస్తోంది. దీంతో చలికాలం కావడం, మంచు కురుస్తుండటం, బస్సు డ్రైవర్ అతివేగంగా రావడంతోనే ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.



ఊసరవెల్లి సిగ్గుపడేలా

# మాటమార్చిన సీఎం

- టికెట్‌రేట్లు, అదనపు షోలకు అనుమతి
- సభను అవమానించడమే : మాజీ మంత్రి హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి రెండు వారాల్లో ఊసరవెల్లి సిగ్గుపడేలా మాట మార్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మరణించిన నేపథ్యంలో ఇక మీదట స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ సీఎంతో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పిన మాటలు స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలయ్యాయని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా ? అని ప్రశ్నించారు. అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోలకు అనుమతివ్వడం సభను అవమానించడమేనని తెలిపారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతామని వెల్లడించారు. మాట తప్పం, మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్ల పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ది చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు? అని ప్రశ్నించారు. గతంలో సీఎం బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతిచ్చినందునే ఒక మహిళ మరణించి,

మిగతా 9లో..

TIMES OF VARTHA (11-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/11/2025 6:13 AM Page 2



## జాతీయస్థాయి సెపక్ తక్రాలో ప్రెసిడెన్సీ విద్యార్థుల ప్రతిభ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయ సెపక్ తక్రా ఛాంపియన్షిప్ పోటీలలో ప్రెసిడెన్సి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. మోపాల్ గ్రామ శివారులో గల ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాల నుంచి అన్నం సాత్విక్, ఎన్. భవ్యశ్రీ రెడ్డి ఇటీవల కేరళ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి 'సెపక్ తక్రా' 27వ సబ్ జూనియర్ విభాగంలో పాల్గొని సాత్విక్ తన ప్రతిభ కనబరిచి 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని అందుకున్నారు. అదేవిధంగా భవ్యశ్రీకి పార్టిసిపేట్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. సాత్విక్ చూపిన ప్రతిభను పాఠశాల డైరెక్టర్ నల్ల శ్రావ్య అభినందించారు. ఇలాంటి ఆటలు ఆడడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట కాగలవని పాఠశాల చైర్మన్ శమంత అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పవన కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్, జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

# తెలంగాణ యూనివర్సిటీ ఈసీ నిర్ణయాలు ఎందుకు అమలు చేయడం లేదు

**పదవి కాలం పూర్తయిన అడ్మినిస్ట్రేటివ్ పదవులు ఎందుకు కొనసాగిస్తున్నారు..?**

**క్రీడల నిర్వహణ డబ్బులు ఏమయ్యాయి..?**

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీ ఈసీ నిర్ణయాలు ఎందుకు అమలు చేయడం లేదని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ యూనివర్సిటీ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని కోటగల్లి నీలం రామ చంద్రయ్య భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాజేశ్వర్ మాట్లాడుతూ అధికారికంగా చేసిన ఈసీ నిర్ణయాలను అమలు ఎందుకు జరపడం లేదని, విద్యార్థి సంఘాలు కొట్లాడి అవినీతి అధికారులను వెనక్కి నెట్టితే ఇప్పుడు వచ్చినవాళ్లు వారిపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని, యూనివర్సిటీ విద్యార్థులు కట్టిన డబ్బుల్ని అవినీతి చేసిన అధికారుల నుంచి ఎందుకు రికవరీ చేయడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి తేడా లేకుండా పోతుందన్నారు. విద్యార్థులకు మేలు జరిగే నిర్ణయాలు ఇప్పటి వరకు ఏం తీసుకున్నరని అన్నారు. అడ్మిన్ పదవుల కాలం పూర్తయిన ఇంక ఎందుకు కొనసాగిస్తున్నారన్నారు. నిబంధనాలకు విరుద్ధంగా ఉన్న, వివాదస్పదంగా ఉన్న విషయాల్లో మాత్రం యూనివర్సిటీ అధికారులు దొడ్డి దారిన తాత్కాలిక పాలక మండలి పేరుతో నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అనేక అనుమాన వార్తలు వస్తున్నాయని అన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కావాల్సిన ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం కానీ, మౌలిక వసతుల కల్పన విషయంలో కానీ నిర్ణయాలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. గత పాలక మండలి నిర్ణయాల అమలు, విద్యార్థుల శ్రేయస్సు కోరే నిర్ణయాలు చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమించాల్సిన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు దేవిక, సాయి కిరణ్, ముక్త శ్రీ, మనోజ్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్‌లో జిల్లా జట్టుకు కాంస్య పతకం

**జట్టును అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ లో తృతీయ స్థానం సాధించిన జిల్లా జట్టును జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ అభినందించారు. ఈనెల 5 నుంచి 9 వరకు మహారాష్ట్రలోని జల్గావ్ లో గల చత్రపతి శివాజీ స్టేడియం జరిగిన 68వ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్ – 17 తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లాకు చేరుకున్న సందర్భంగా రాష్ట్ర జట్టు క్రీడాకారులను, కోచ్ మేనేజర్లు మర్కంటి గంగా మోహన్, సొప్పరి వినోద్, బి. అంజలి, ప్రశాంత్ లను జిల్లా విద్యాశాఖ అధికారి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ మాట్లాడుతూ గత నెల 7 నుంచి 9 వరకు జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ఆర్మూర్ లో నిర్వహించిన రాష్ట్ర సాఫ్ట్ బాల్ అండర్ – 17 పోటీలలో ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయ పోటీలకు పంపడం జరిగిందన్నారు. ఈ జట్టు జాతీయస్థాయిలో తృతీయ స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులను తీర్చిదిద్దుతామన్నారు. ఇందులకు కృషిచేసిన కోచ్ మేనేజర్లను, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగమణిని అభినందించారు. స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ విభాగంలో 20 సంవత్సరాల తర్వాత రాష్ట్ర జట్టు పతకం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలను జిల్లాలో నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. ఇంత చక్కటి అవకాశాన్ని నిజామాబాద్ జిల్లాకు ఇచ్చిన రాష్ట్ర ఎస్జీఎఫ్ కార్యదర్శి రామ్ రెడ్డికి



కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర జట్టు తృతీయ స్థానంలో సాధించడానికి జిల్లా క్రీడాకారులు జి. సాత్విక (జట్టు కెప్టెన్), జి. శ్రావిక (టిఎస్ డబుల్ ఆర్ ఎస్ సుద్దపల్లి), ఎస్. నిత్యశ్రీ (జెడ్పిహెచ్ఎస్ తొర్లికొండ), డి. అశ్విని (జెడ్పిహెచ్ఎస్ ముచ్కూర్) కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో జక్రాన్ పల్లి మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్, జిల్లా పేటా టిఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, టిజిపేట అధ్యక్షుడు గోపి రెడ్డి, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, మధుకర్, నాగరాజు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు అలవాటు చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. జాతీయ రహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా గురువారం బోధన్ పట్టణంలోని ఇందూర్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై, ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ..లైసెన్స్ లేకుండా మైనర్స్ వాహనాలు నడపరాదు అది చట్టప్రకారం నేరం అని సూచించారు. ఎంవిఐ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ..విద్యార్థుల తల్లితండ్రులు, కుటుంబంలో, బంధువులు, పెద్దవారు వాహనాలు నడిపేటప్పుడు సీటుబెల్టు, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అదేవిధంగా మద్యం తాగి, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని మీరు వారికి చెప్పాలని వారికి అవగాహనా కల్పించాలని సూచించారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ రూల్స్ పై రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువును నిర్లక్ష్యం చేయవద్దు..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని క్రీసెంట్ పాఠశాలలో జరిగిన ఇంట్రా స్కూల్ మెగా క్విజ్ పోటీలలో పాల్గొన్నరూ. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భం గా నిబద్ధతతో చదువు కోవడం ద్వారానే జీవితంలో ఉన్నత స్థితిని చేర వచ్చని అన్నారు. చదువు కోవడానికి ప్రస్తుతం ఎటువంటి వనరుల కొరత లేదని అన్నారు. విద్యార్థి దశ పటిష్టంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మీర్ నజీర్ అలీ, ఉపాధ్యాయులు ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# లయోలాలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ పట్టణంలోని లయోల పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థులు ఆట పాటలతో, హరిదాసు వేషాధారణతో సంక్రాంతి పండుగకు ఘనంగా స్వాగతం పలికారు. సంక్రాంతి ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టు కున్నాయి. భోగి మంటలు, రంగు రంగుల ముగ్గులు, బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి. చిన్నారుల సాంప్రదాయ నృత్యాలు, గీతాలాపనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు శంకర్ ,గంగామణి ,జయ ,సరిత, అనిత ,కవిత ,కరుణ ,పద్మ ,వరలక్ష్మి ,అశోక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ లో రాణించిన నిత్యశ్రీకి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో తొర్లికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని నిత్యశ్రీ అద్భుతంగా రాణించడం పట్ల పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా పరిషత్ హై స్కూల్ తొర్లికొండ విద్యార్థిని సాంబార్ నిత్యశ్రీ పాల్గొని జట్టు విజయానికి కీలక పాత్ర పోషించి కాంస్య పతకం సాధించేందుకు తనదైన శైలిలో ప్రతిభను ప్రదర్శించింది. ఇందులో భాగంగా శుక్రవారం పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా సాంబార్ నిత్యశ్రీని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,మండల విద్యాధికారి ఎం.శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని నిత్యశ్రీ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలలో కాంస్య పతకం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జట్టుకు కోచ్ గా వ్యవహరించిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ ను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు,రామకృష్ణ,గంగాధర్,డాక్టర్ నరసింహా రావు, కృష్ణ,మాలతి,పల్లె గంగాధర్,గౌతమి,ఓఎస్ శేఖర్,విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేఓఎస్‌లో కొనసాగుతున్న క్రీడా సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్






నిజామాబాద్ నగరంలోని కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో క్రీడా సంబరాలు కొనసాగుతున్నాయి. సుభాష్ నగర్ లోని కే ఓ ఎస్ లో నిర్వహిస్తున్న ఈ క్రీడా సంబరాలు భాగంగా ప్రైమరీ స్కూల్ విభాగంలో మ్యూజికల్ చైర్, డాడ్జ్ బాల్, లెమన్ అండ్ స్పూన్, కప్ప దూకుడు, పరుగు పందెం పోటీలు, గని బ్యాగ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థుల్లో ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని నింపేందుకు ట్రెడిషనల్ గేమ్ లను నిర్వహించారు. హైస్కూల్ విద్యార్థులకు బాస్కెట్బాల్, స్కేటింగ్, లాంగ్ జంప్, షాట్ పుట్, కబడ్డీ, చెస్, క్యారం పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమదైన శైలిలో ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలు యమునా క్యాంపస్ వర్సెస్ సుభాష్ నగర్ క్యాంపస్ విభాగాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా కేఓఎస్ డైరెక్టర్ సిహెచ్ రామోజీరావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శారీరిక, మానసిక ఉత్సాహంతో పాటు సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. అంతేకాకుండా ఇందులో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వస్త్రాల చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ దిగంబర్, అకాడమిక్ కోఆర్డినేటర్ లు ఫణిందర్, సుచరిత, వేణుగోపాల్, క్రీడోత్సవ నిర్వాహకులు శ్రీధర్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్ పాల్

**ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలుగు ప్రజలందరు భక్తి, శ్రద్ధలతో పవిత్రంగా ఈ వైకుంఠ ఏకాదశి పండుగను జరుపుకుంటారని అన్నారు. మహావిష్ణుమూర్తి స్వయంగా గరుడ వాహనదారుడై ముక్కోటి దేవతలతో కలిసి భూలోకనికి వచ్చి దర్శనం ఇస్తాడనేది ప్రజల విశ్వసం అన్నారు మహాభారత యుద్ధంలో శ్రీ కృష్ణుడు, అర్జునునికి గీత బోధించిన రోజుగా కూడా భావిస్తారని అన్నారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రతను సంతరించుకున్నందున దీనిని ముక్కోటి ఏకాదశిగా జరుపుకుంటారన్నారు. ముక్కోటి దేవతల ఆశీర్వాదం తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండేలా ఆశీర్వదించాలని ఆ శ్రీవారిని వేడుకున్నట్లు తెలుపుతు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు..

# జెసిఐ ఇండియా రెసిడెన్షియల్ శిక్షణలో అధ్యక్షురాలు గౌతమి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల తిరుపతిలో నిర్వహించిన జెసిఐ ఇండియా 2025 అధ్యక్షుల శిక్షణా శిబిరంలో 2025 జె సి ఐ ఇందూర్ అధ్యక్షురాలు గౌతమి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ శిక్షణ శిబిరంలో రెండు తెలుగు రాష్ట్రాల జోన్ 4, 12, 26ల 2025కు ఎన్నుకోపడ్డ అధ్యక్షులకు బాధ్యతలతో కూడిన వివిధ అంశాలపైన పూర్వ జాతీయ అధ్యక్షుడు,పూర్వ జాతీయ ఉపా అధ్యక్షుడు,నేషనల్ ట్రైమర్స్ అయిన శిరీష్ దండు,రజిత పూసారల,హర్షవర్ధన్‌లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 2025 జాతీయ అధ్యక్షుడు అంకుర్ జుంజున్వాల,ఉపాధ్యక్షులు సుమిత్ గోయల్,పిఆర్ అండ్ మార్కెటింగ్ అధికారి కిరణ్ బంటు,జోన్ 4,12,26 అధ్యక్షుడు సొంతోష్,చతుర్వేది ఉట్కూరు, భారత్ పాల్గొన్నారని జెసిఐ ఇందూర్ అధ్యక్షులు జిల్కార్ విజయానంద్ తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
11-01-2025


# గంజాయి, డ్రగ్స్ ను నియంత్రించాలి

## డిచ్పల్లి ఎస్సైకి సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వినతి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



డిచ్పల్లి మండలంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను నియంత్రించాలని డిచ్ పల్లి మండల ఎస్సైకి సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డిచ్పల్లి మండల కార్యదర్శి బి.మురళి మాట్లాడుతూ.డిచ్పల్లి మండలంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు విద్యార్థులు,యువత అలవాటు పడుతున్నారని, ఇందుకు డ్రగ్స్ విరివిగా దొరకడమే కారణమనీ ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ముఖ్యంగా విద్యాసంస్థలు దాని చుట్టుపక్కల చిన్నచిన్న షాపుల్లో గంజాయి ఇతర మారకద్రవ్యాలు అమ్ముతూ విద్యార్థుల్ని యువతను డ్రగ్స్ కు బానిసలను చేస్తున్నారన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడి విద్యార్థులు, యువత తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని, ఈ డ్రగ్స్ కు అలవాటు పడిన వారితో శాంతి భద్రతలకు కూడా పెనుముప్పు పొంచి ఉన్నదన్నారు. డ్రగ్స్, గంజాయికి పలు షాపులు అడ్డాలుగా మారాయన్నారు. ఈ డ్రగ్స్ మత్తులో గొడవలు పడుతున్నారని, హత్యలు, అత్యాచారాలు చేయడానికి కూడా వెనుకాడడం లేదన్నారు. ముఖ్యంగా తల్లితండ్రులు కూడా డ్రగ్స్ గంజాయి ఇతర మత్తుపార్థాల అరికట్టడంలో పాత్ర పోషించాల్సిందిగా కోరారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, మారుమూల శివారు ప్రాంతాల్లో గంజాయి డ్రగ్స్ విరివిగా లభ్యమవుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని, విద్యా సంస్థలు దాని చుట్టూ పరిసర ప్రాంతాల్లో నిఘా చేపట్టాలని కోరారు. గంజాయి డ్రగ్స్ అమ్ముతున్న పాత్రధారులను, సూత్రధారులను అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, పి వై ఎల్ నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా, ఉపాధ్యక్షులు మోహన్, నాయకులు శ్రీరాము, రాజేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో వైట్ కలర్ డే సెలబ్రేషన్స్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల నారాయణ హై స్కూల్లో వైట్ కలర్ డే ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కని తెల్లని వస్త్రాలను ధరించి అందంగా ముస్తాబయి వచ్చారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల నిజామాబాద్ జిల్లా ఏజీఎం శివాజీ పాటిల్ వైట్ కలర్ డే విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల తెలంగాణ రాష్ట్ర జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జోష్న, కోఆర్డినేటర్ కల్పన, అజీమా, నరేష్, వైస్ ప్రిన్సిపల్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## టీవీయువి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో అశోక్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ అశోక్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థుల సమస్యల పై పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘం టివియువి అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడంలో టివియువి ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టివియువి రాష్ట్ర కో వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్, నిజామాబాద్ నగర కన్వీనర్, సుభాష్, నవిన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి.. వైకుంఠ ద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఈ మేరకు ఎడపల్లి మండలంలోని జైతాపూర్, ఏఆర్పి క్యాంప్ గ్రామాలలోని రామాలయాలతో పాటు సారంగాపూర్ ఎన్సీఎస్ఎఫ్ రామాలయంలో శ్రీ రాముల వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారు జాము నుండే స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా ఉత్తర ద్వార ప్రవేశం చేసి భక్తులు ఆలయంలోకి ప్రవేశించారు.భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. సూర్యుడు దక్షిణాయణం నుండి ఉత్తరాయనంకు మారే ముందు వచ్చే శుద్ధ ఏకాదశిని వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారని అర్చకులు తెలిపారు. ఉత్తర ఏకాదశి తర్వాత నెల రోజులకు మార్గశిర శుక్ల ఏకాదశి వస్తుందని ఈరోజు శ్రీమహా విష్ణువు మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందని వారు తెలిపారు.ఈ ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమని అందుకే దీనిని ముక్కోటి ఏకాదశి కూడా అంటారని చెబుతారన్నారు.ఈరోజు భక్తులు ఉత్తరద్వారం గుండా వెళ్లి మహావిష్ణువును దర్శనం చేసుకుంటే చాలా మంచిదని పేర్కొన్నారు.

## ఆర్మూర్ నారాయణ స్కూల్లో రంగురంగుల రంగవల్లులు

### ఘనంగా సంక్రాంతి సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ నారాయణ స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ రజిని కుమారి ఆధ్వర్యంలో భోగి పండ్లతో ప్రారంభమై భోగి మంటలు, బొమ్మల కొలువులు, అమ్మాయిలు రంగురంగుల రంగ వల్లులు, అబ్బాయిల రంగుల రంగుల గాలిపటాలతో సంక్రాంతి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణం సంతరించుకుంది. ఇందులో భాగంగా అందమైన ముగ్గులు వేసిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అభినందించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డీజీఎం రమణారెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్, జోనల్ కోఆర్డినేటర్స్, వైస్ ప్రిన్సిపల్, ఏవో తదితరులు విద్యార్థులను కళా నైపుణ్యతలను ప్రోత్సహించారు.

## సంచార జాతి వీరుడు వడ్డే ఓబన్న జయంతి


లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారు ఈయన సంచార జాతికి చెంది న వడ్డెర కులానికిచెందినవారు బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో రేనాటి పాలెగాళ్లకు మరియు కంపెనీకి అధికారాన్ని అప్పగించేందుకు, పాలేగాళ్లకు ఇచ్చే జీ తం విషయంలో ప్రారంభ మైన ఘర్షణలు క్రమేపి సాయుధ పోరాటాలుగా మారాయి. ఆ పోరాటాలలో ముఖ్యమైనది నోస్సం పాలే గాడు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు ఈ బీకర పోరులో అధ్యక్షుడిగా ఓపన్న పోషించి న వీరోచిత పాత్రను చరిత్ర లో తక్కువ చేయడం అత్యంత దురదృష్టకరం బయమెరుగని వడ్డారులు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచారతేగల సైన్యాన్ని సమర్థవంతం గా నడిపించి దట్టమైన నల్లమల్ల అడవుల్లో సైతం కంపెనీ సైన్యా న్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న. నరసింహారెడ్డి ముఖ్య అనుచరుడిగా తన నాయకు డని మరి అతని కుటుంబాన్ని కూడా కాపాడడంలో ముఖ్య పాత్ర పోషించిన వడ్డెర ఓబన్న వీరత్వాన్ని తక్కువ చేయడా న్ని ఈరోజు వడ్డెర జాతి మాత్ర మే కాదు సభ్య సమాజం మొ త్తం చాలా సీరియస్గాతీసుకుం ది. కనీసం ఇప్పటినుండి అయి నా స్వతంత్ర వీరుడు వడ్డెర ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే సంచారజాతి వడ్డెర కులానికే కాదు, బడుగు బలహీన వర్గాల అందరికీ సంఘంలో గౌరవం లభిస్తుం దని భావించి జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని ఘనం గా జరుపుకుంటున్నరు ఈ సం చార జాతి స్వతంత్ర వీ రుడు జన్మదిన వేడుకల్లో పాల్గొనిని వాళు లర్పించి అతని త్యాగా లు భావితరాలకు స్ఫూర్తి నిచ్చేలా మనం ముందు కొన సాగాలి జోహార్ స్వతంత్ర సమ ర వీర జోహార్ వడ్డే ఓబన్న నే టి బడుగు బలహీన వర్గాలకు నీ పోరాట స్ఫూర్తి ఒక బలం ఒక బలగం.


## రేపు కల్లెడలో హ్యాండ్ బాల్ జట్టు ఎంపికలు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గంగ మోహన్ చక్రవర్తి, పింజ సురేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ సూచనల మేరకు ఈనెల 12న కన్నడ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు ఈ ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20 కరీంనగర్ జిల్లాలో నిర్వహించబోయే తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలకు పంపుతామన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొనే క్రీడాకారులు 01-01-2005 నుంచి 31-12-2008 మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు. అదే విధంగా తమ జనన ధ్రువీకరణ పత్రంతో ఈనెల 12వ తేదీ ఆదివారం ఉదయము 10 గంటలకు కల్లెడ జెడ్ పి హెచ్ ఎస్ లో జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్ కు రిపోర్ట్ చేయాలన్నారు. మిగతా వివరాల కోసం 9642535535, 9440441757 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## అతి పురాతన వెంకటేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న అయ్యప్ప గురు స్వాములు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

అయ్యప్ప దీక్ష బాన్సువాడ వ్యవస్థాపక గురుస్వామి బెజగం శంకర్ గురుస్వామి ఉమా అమ్మ స్వామి,శబరిమలైమహాపాదయాత్ర గురుస్వామి గురు వినయ్ కుమార్ గురుస్వామి గురు రేణుక అమ్మ స్వామి కలిసి బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామం దళిత వాడలోఉన్నపురాతనమైన శ్రీ లక్ష్మీ దేవి. భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కు శుక్రవారం వెళ్లి ఆలయమంతా శుద్ధిచేసి అభిషేకం చేయడం జరిగింది.ఈ ఆలయం ఇంచు మించు 300 సంవత్సరాల కింది ఆలయం అని అక్కడివారు తెలిపినారు. ఇక్కడ ఉన్న వెంకటేశ్వర స్వామి కి అభిషేకం చేస్తే తిరుపతిలో అభిషేకం చేసినట్టు భావిస్తారు అట. అదే కాకుండా తిరుపతిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవం చేసినప్పుడు బోర్లం వెంకటేశ్వర స్వామి నామాన్ని పలికితేనే రథం. కదులుతుందంట. ఇది బోర్లం గ్రామ పెద్దలు చెప్తున్న విషయం. ఇంత మహత్యం గల దేవాలయం బాన్సువాడ మండలం లోని బోర్లం గ్రామంలో ఉండడం, ఆ విషయం ఈరోజు మాకు తెలవడం నిజంగా మేముఎంతోఆనందపడుతున్నాం ఎందుకంటే వైకుంఠ ఏకాదశి నాడు ఇంత పెద్ద దేవాలయం మన ప్రాంతంలో ఉన్నదని తెలిసినందుకు చాలా సంతోషి స్తున్నాము. మేము భక్తులందరికీ తెలియజేస్తున్నాము పురాత నమైన ఆలయం ఉన్నది తప్పకుండా వెళ్లండి.మన బాన్సువాడ నుండి రెండు కిలోమీటర్ల ఆలయం ఉన్నది. బోర్లం ఎస్సీ కాలనీ లో ఎవరిని అడిగినా చెప్పుతారు .అందరూ తప్పకుండా దర్శనం చేసుకోండి స్వామి మహిమా , కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాం.

## పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





సంక్రాంతి పండగ పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో ముందస్తు సంక్రాతి వేడుకలను జరుపుకొన్నారు. పాఠశాలకు నేటి నుంచి 7 రోజుల పాటు సెలవులుండ డంతో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాతి వేడుకలను వేడుకగా జరిపారు. పాఠశాల ఆవరణలలో రంగురంగుల ముగ్గులు వేసి గోబ్బేమ్మాలను పెట్టారు. అలాగే విద్యార్థులు గాలిపటాలను ఎగురవేసి సంబరాలు జరుపుకొన్నారు.అనంతరం పాలు పొంగించి బోగి మంటలను వేశారు. విద్యార్థులు బోగిమంటల చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల కరెస్పాండెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తకాలను నేస్తాలుగా మార్చుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్


బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రాండ్ పేరెంట్స్ డే, హాస్టల్ పేరెంట్స్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క అమ్మమ్మ తాతయ్యలను, నాయనమ్మ తాతయ్యలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జగన్ గురూజీ పాల్గొని మాట్లాడారు.. విద్య అనేది జీవితంలో ఒక భాగం కావాలని గురువులను, తల్లిదండ్రులను గౌరవించడం అనేది ఒక లక్షణంగా అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమోహన్ ప్రిన్సిపాల్ దంపతులు, చక్రవర్తి మేనేజర్ దంపతులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి పర్వదినంప్రత్యేక పూజలు

### కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి గ్రామం లోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, వివేకానంద నగర్ కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులతో కలిసి పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
11-01-2025


# అధికారం మారినా తీరని కార్మికుల సమస్యలు

## పైరవీలకే పరిమితమైన గెలిచిన సంఘాలు

## సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలో ప్రభుత్వం మారిన, సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం మారిన కానీ కార్మికుల సమస్యలు మాత్రం తీరడం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. శుక్రవారం యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ ల ఆధ్వర్యంలో ఏరియాలోని శాంతి ఖని గని పై నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి లు డిసెంబర్ లోనే సంస్థ సిఎండి తో స్ట్రక్చరల్ సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పి, ఇప్పటి వరకు ఏర్పాటు చేయకుండా ఆలస్యం చేస్తున్నాయని, కార్మికుల ఆర్థిక సమస్యలను పరిష్కరించడం ఇష్టం లేకనే సిఎండి తో డిసెంబర్ నెలలో జరగాల్సిన స్ట్రక్చరల్ కమిటీ సమావేశాన్ని ఇప్పటివరకు జరపకుండా వాయిదా వేస్తున్నారని విమర్శించారు. ఓట్లేసి గెలిపించిన కార్మికులు సొంతింటి పథకం అమలు కాకుండానే దీనంగా దిగిపోతున్నారని, యువ కార్మికులు క్వార్టర్ తీసుకున్నందుకు పెర్క్ తో సగానికి పైగా జీతం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మారుపేరుతో పనిచేస్తున్న కార్మికులను సవరిస్తామని చెప్పిన వారు సైతం ప్రతినెల దిగిపోతూ ఉన్న, గెలిచిన సంఘం ఇవేమీ పట్టనట్టు, వారి పైరవీలకే పరిమితమవుతూ, ఓడిన సంఘాలను విమర్శిస్తూ, కాలం వెలదీస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులో రికవరీ చేసుకోమని కార్మికులు ఇచ్చిన సంతకాల స్లిప్పులను యాజమాన్యం చూడకుండా రికవరీ చేసిన ఏఐటియుసి నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు.

సొంతింటి కల ఏ విధంగా సాకారం చేయవచ్చునని అర్థమయ్యేలా కరపత్రంతో కార్మికుల కు, అధికారులకు, ప్రభుత్వం దృష్టికి సైతం తీసుకెళ్లామని తెలి పారు. సింగరేణిలో ప్రధాన ప్రతిపక్షంగా దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు గెలిచిన సంఘంపై ఒత్తిడి తీసుకువస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నవంబర్లో జరిగిన స్ట్రక్చరల్ సమావేశం ఒప్పందాలపై ఇప్పటివరకు ఎలాంటి ఉత్తర్వులు విడుదల చేయలేదని, డిసెంబర్ నుండి ప్రోత్సాహక ఇన్సెంటివ్ ను ప్రవేశపెడతామని చెప్పి, నెల గడిచిన దానిపైన ఊసే లేకుండా పోయిందన్నారు. ఇలాంటి విషయాలు గెలిచిన సంఘాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికలనేవి కేవలం విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికే కానీ గెలిచిన సంఘాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని, అధికారులను పై ఒత్తిడి చేస్తూ, ప్రతిపక్ష యూనియన్ కార్మికులను ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. కొన్ని గనుల మీద షిఫ్ట్ చేంజ్ లు చేయించుకుంటూ, మళ్లీ యధావిధిగా మారుస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్న విధానాలను గెలిచిన సంఘాలు మానుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి అబ్బోజి రమణ, నాయకులు జడల ప్రవీణ్, నాగరాజు, బుద్ధ సురేష్, ధనిశెట్టి సురేష్, దేవదాసు సీనియర్ నాయకులు అలవాల సంజీవ్ లు పాల్గొన్నారు.

## వాసవి హై స్కూల్ ఆవరణలో ఘనంగా సంక్రాంతి సంబరాల మహోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఉన్న వాసవి హై స్కూల్ ప్రైవేట్ పాఠశాల ఆవరణలో శుక్రవారం సంక్రాంతి సంబరాల మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు సాంప్రదాయ దుస్తులు ధరించి అందంగా ముస్తాబు చేశారు ఈ సందర్భంగా రంగోలి పోటీలతో పాటు బొమ్మల కొలువు, పిండివంటల తయారీ, ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించారు. భోగి మంటలు కాల్చారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ సాంప్రదాయ విశేషతలను ఆకట్టుకునేలా వివరించారు. ఆనందభరిత వాతావరణం లో పాఠశాల విద్యార్థిని ,విద్యార్థులు ఆడుతూ, పాడుతూ, నృత్యాలు చేస్తూ, సంక్రాంతి సంబరాల ను ఆనంద భరిత వాతావరణం లో గడిపారు. ఈ కార్యక్రమంలో వాసవి హై స్కూల్ పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం తో పాటు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## బిక్కనూర్ ఎస్సైకి శాలువాతో సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

కంచర్ల గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతన ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆంజనేయులు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా శాలువాతో శుక్రవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి,కోశాధికారి కాంతం రెడ్డి,మాజీ వార్డు సభ్యులు జనార్దన్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ విజయలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎర్రగడ్డ( ఎస్ ఆర్ నగర్ )లోని శ్రీ విజయలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనంతో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు



టైమ్స్ అఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం మర్కల్ స్టేజి వద్దగల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలను ఎన్. ఎస్. ఎస్. మరియు కల్చరల్ కమిటీ సమక్షంలో నిర్వహించారు. విద్యార్థుల దరు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల రంగులతో రంగవల్లులు వేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్స్ మీనా, శ్రావణి మరియు కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ సింధూర, సభ్యులు వనమాల, నేహా, రచన,ఎన్. ఎస్. ఎస్. కోఆర్డినేటర్ చంద్రకళ, సభ్యులు నవనీత, వాణి తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటగల్లి, టీటీడీ, వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

వైకుంఠ ఏకాదశి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రం కోటగల్లి లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో , బీర్కూరు మండలం తిమ్మాపూర్ గ్రామ తెలంగాణ తిరుమల దేవస్థానం (టీటీడీ) లో ఉత్తర ద్వార దర్శనంతో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు . ఆయన వెంట బాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ తోపాటు బాన్సువాడ ,బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, తదితరులురు.

## క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని కొత్తబాద్ గ్రామంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి , కాసుల బాల్ రాజ్ సహకారంతో నిర్వహిస్తున్న కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, గ్రామీణ స్థాయి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రికెట్టోర్నిలు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమమంలో కృష్ణ రెడ్డి ,అంజి రెడ్డి ,గోపాల్ రెడ్డి , శ్రీధర్ , గంగుల గంగారాం, జిల్లా యువజన అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి , యువజన అధ్యక్షులు మన్సూర్ ,సాయిరెడ్డి ,సాయాగౌడ్ ,సాయిలు ,షాదుల్ , జీవన్ , గణపతి పాల్గొన్నారు

## ముమ్మరంగా పారిశుధ్య పనులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీలో సీతంపేట మెయిన్ రోడ్ లో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి .గ్రామ కార్యదర్శి బి. చిరంజీవి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు డ్రైనేజీ లోని కాలవలలో ఉన్న డ్రైనేజీని తొలగించడంతోపాటు చెత్తాచెదాలన్ని తొలగించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి గోరంత.. తరలించేది కొండంత..

### ఇది ఓ కంపెనీ మాయ... ంవిన్యూ అధికారుల అండదండలతో...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఒకవైపు బాన్సువాడ మొదలుకొని బోధన్ వరకు ఇసుక మాఫియా ,మంజీరా నదిలో పగలు ,రాత్రి అనే తేడా లేకుండా ఇసుక అక్రమంగా తరలించకపోతుంటే. మంజీరా నది గర్భశోకం పెడుతుంటే, మంజీరా నదిలో ఇసుక త్రవ్వకలు అరికట్టి పర్యావరణాన్ని కాపాడవలసిన సంబంధిత శాఖ అధికారులు పెద్ద ఎత్తున కంపెనీలకు అనుమతులు జారీ చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మల్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట, గోరంత అనుమతి తీసుకొని కొండంత ఇసుక అక్రమంగా తరలించుకొని పోతున్నారు. వీరికి రెవెన్యూ శాఖలో పని చేస్తున్న కొంతమంది అధికారుల అండదండలు ఉండడంతో ,లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట అక్రమ ఇసుక దందా కు తెర లేపారు. గురువారం 50 ట్రాక్టర్లకు రెవెన్యూ శాఖ నుంచి అనుమతి పొంది ఒకేరోజు 10 టిప్పర్ల ఇసుక తరలించక పోయారు. ఒక్కొక్క టిప్పర్ లో 10 ట్రాక్టర్ల ఇసుక పడుతుంది,ఈ లెక్కన పది టిప్పర్లకు 100 ట్రాక్టర్ల ఇసుక తరలించక పోయారు. వారు అనుమతి తీసుకుంది కేవలం 50 ట్రాక్టర్లకు మాత్రమే, మంజీరా నది ట్రాక్టర్ల ద్వారా ఒకచోట డంపు చేసి దానిని జెసిబి ద్వారా 16 టైర్ల టిప్పర్లతో ఇసుకను నింపి మల్లూరు లిఫ్ట్ ఇరిగేషన్కు పంపిస్తున్నారు. తొమ్మిదవ తేదీ నాడు 50 ట్రాక్టర్లకు అనుమతి పొంది ప్రభుత్వానికి 33 వేల రూపాయలు చెల్లించి ఒకటే రోజు 100 ట్రాక్టర్ ఇసుకను తరలించుకుపోయారు. పదవ తేదీ నాడు అనుమతి లేకున్నాను 8 టిప్పర్ల ఇసుకను తరలించక పోయారు. వీటికి అడ్డుకట్ట వేయాల్సిన రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న కొంతమంది అధికారుల అండదండలు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్కు తో కుమ్మక్కై ఈ అక్రమ ఇసుక దందాకు తెర లేపుతున్నారు.

# మాత శిశు మరణాల నియంత్రణకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ




## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లలో మాత శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్మాన్ సంస్థ చే ఆరోగ్య కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అర్మాన్ సంస్థకు చెందిన డాక్టర్ సౌజన్య, డాక్టర్ అనిల్, ప్రశాంత్ కుమార్, భాస్కర్ లతో కలిసి ఆయప హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ మాట్లాడుతూ, జిల్లాలో మాత శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో వివరాలు నమోదు చేసుకుని, సమయానుసారంగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని, అవసరమైన మందులు, పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. తల్లులను శక్తివంతం చేయడానికి, ఆరోగ్యవంతమైన పిల్లల ఎదుగుదలకు, మాత శిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధిక ప్రమాద గర్భాలను నివారించడానికి, జ్ఞానము, నైపుణ్యాలను మెరుగుపరిచి, తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, మరణాల నివారణకు కృషి చేయాలని సూచించారు. రక్తహీనత, అధిక రక్తపోటు, ప్రసవ పూర్వ రక్త శ్రావణం, మధుమేహం, మూర్ఛ, సి సెక్షన్ చరిత్ర, కామెర్లు, గుండె జబ్బుతో గర్భధారణ, గర్భధారణలో ఊపిరి సరిగా అందకపోవడం, క్షయ, జ్వరము, పిండం ఎదుగుదల పరిమితి 20 వారాల ముందు రక్తస్రావం అవడం, నెలలు నిండకుండా ప్రసవం, గర్భధారణ సమయంలో హెచ్ఐవి, మానసిక ఆరోగ్యం, గర్భధారణ సమయంలో బరువు పెరగడం మొదలైన వాటిపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కొరకు యూనిసెఫ్, అర్మాన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా శిక్షణ కరదీపికలను అందించడం వైద్యాధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి, జిల్లాలో మాత శిశు మరణాలను నియంత్రించే దిశగా కృషి చేయాలని సూచించారు. వైద్యులు డాక్టర్ కృపాబాయి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ సీతారామరాజు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అనిల్, మాస్ మీడియా అధికారి బక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
11-01-2025



## బీజేవైఎం కార్యవర్గ సమావేశం



**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

సదాశివనగర్ మండల కేంద్రంలో బీజేవైఎం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. భాగంగా బీజేవైఎం కార్యవర్గ బలోపేతం, బూతు స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడం పై చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేవైఎం పాత్ర కీలకం కానున్న నేపథ్యం లో బిజెపి మండల అధ్యక్షుడు కుంట రాంరెడ్డి అధ్యక్షతన తగిన సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు దొడ్లే కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, రామకృష్ణ, ఉపాధ్యక్షుడు వడ్ల వంశి ,పిల్లి నవీన్ సతీష్ రావు మరియు కార్యవర్గ సభ్యులు సాగర్, శ్రీరామ్, వికాస్,మహేష్ రోహిత్ పాల్గొన్నారు...

# కే ఓ ఎస్ క్రీడోత్సవ్ విజేతలకు బహుమతులు


**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**





కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించిన క్రీడోత్సవంలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కే ఓ ఎస్ డైరెక్టర్ సి. హెచ్. రామోజీ రావు నేతృత్వంలో ఈ క్రీడా సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మూడు రోజులపాటు ప్రగతి నగర్, సుభాష్ నగర్ క్యాంపస్ లలో ఈ క్రీడోత్సవం వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించారు. ప్రైమరీ స్కూల్, హై స్కూల్ విద్యార్థులకు వేరువేరుగా వివిధ క్రీడాంశాలలో పోటీలో నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి డైరెక్టర్ సి. హెచ్. రామోజీరావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహు మతులు, ట్రోఫీలను బహుకరించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకొని ప్రాతి నిధ్యాలకే ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఓడి పోయిన వారు నిరాశ చెందకుండా భవిష్యత్తులో వచ్చే అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా విజేతలుగా నిలిచిన వారు అత్యున్నత స్థాయిలో రాణించే దిశగా ప్రణాళికను సిద్ధం చేసుకుని నిత్య సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వస్త్రాల చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ దిగంబర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిక్కనూర్ నూతన ఎస్సైకి బిజెపి నాయకులు సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

బిక్కనూర్ నూతన ఎస్సై ఆంజనేయులు బిజెపి బిక్కనూరు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపినాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరిరమేష్, మోర్చాఅధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అతేల్లి తిరుమలేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి, ప్రమీల, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిగారు రమేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాకేష్, ప్రవీణ్ గౌడ్, రాఘవరెడ్డి, నరేందర్, చంద్రం, కమ్మరి ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్థవంతంగా మొదటి రోజు శిక్షణ

### ఐఎన్టియుసి కేంద్ర కమిటీ నాయకుడు రాంశెట్టి నరేందర్



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

విజయవాడలో పారిశ్రామిక సంబంధాలు, పరిశ్రమల్లో రక్షణ, ఆరోగ్యం అనే అంశంపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమం మొదటి రోజు అర్థవంతంగా ముగిసిందని ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ విజయవాడ నుండి ఫోన్ ద్వారా తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయవాడలోని పార్క్ ఎన్ హెూటల్లో జపాన్ కు చెందిన జపాన్ ఇంటర్నేషనల్ లేబర్ ఫౌండేషన్, ఐఎన్టియుసి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో మొదటి రోజు ఉదయం పరిశ్రమల్లో ఉద్యోగుల ఆరోగ్యం, రక్షణ పై జపాన్ ఇంటర్నేషనల్ లేబర్ ఫౌండేషన్ అధ్యక్షుడు యసునోబు అహిర సాన్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి హితోషి సుజుకి సాన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి యుకో కటో సాన్, ఐటిసి ఎంప్లాయి రిలేషన్స్ జిఎం పవన్ కుమార్ లచే కార్యక్రమాన్ని నిర్వహించగా, మధ్యాహ్నం కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బోర్డ్ ఫర్ వర్కర్స్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ కే మహేష్వర్, ఐటిసి ఏడిబి ఉపాధ్యక్షుడు (హెచ్ఆర్) వీరాస్వామి లచే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంతో ఎన్నో కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం వచ్చిందని, తనకు ఈ గొప్ప అవకాశం ఇచ్చినందుకు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి కి, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్, ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రేటర్ హైదరాబాద్ అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న ప్రజా పాలన



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మున్సిపల్ శాఖా మంత్రివర్యులు శ్రీధర్ బాబు కి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించి అభివృద్దే ప్రధాన ఎజెండాగా పనులు చేపటేందుకు కృషి చేస్తాం అన్ని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్/మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సాయి నగర్ తండా నందు రూ.30.00 లక్షలు/గోకుల్ ప్లాట్స్ నందు రు.186.00లక్షలు,ఇజ్జత్ నగర్ వికర్ సెక్షన్ నందు రు.25.00 లక్షలు, కాకతీయ హిల్స్ నందు రు.16.20లక్షలు, నవభారత్ నగర్ నందు రు.50.00 లక్షలు, మియపూర్ మెట్రో స్టేషన్,కాల్వరీ చర్చ్ రోడ్ రు.33.00లక్షలు, ఆదిత్య నగర్ నందు రు.18.00లక్షలు,యశోద హాస్పిటల్డ్ నందు రు.46.00లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్డు బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ నాయకులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,డివిజన్ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేద వృద్ధురాలుకు అండగా కొండా గోపి



**టైమ్స్ అఫ్ వార్త చింతకాని**

మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన వజ్రాల భారతమ్మ వయస్సు 80,నిరుపేద వృద్ధురాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పూట గడవని పరిస్థితి ఎదుర్కొంటు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొన్న బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి తనదైన శైలిలో మానవత్వం చాటుకున్నారు. పందిళ్ళపల్లి గ్రామంలో ఉన్న తన మిత్రుల ద్వారా ఆమె పరిస్థితి తెలుసుకొని వృద్ధురాలికి బియ్యం తో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. రానున్న రోజుల్లో ఆమెకు సహాయం చేస్తూ అండగా ఉంటా అని అన్నారు. తినటానికి తిండి లేక ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న అభాగ్యులకు అనాధలకు సేవ చేయటం అనేది తనకు చాలా ఇష్టమైన పని అంటూ మండలంలో ఇలాంటి పరిస్థితులు ఎక్కడ ఉన్న వారి దగ్గరికి వెళ్లి తనకు తోచిన ఆర్థిక సాయం చేస్తుంటారని అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన కొండా గోపి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూనే ఇటువంటి వారికి సహాయ సహకారాలు అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వృద్ధురాలికి సహాయ సహకారాలు అందించిన కొండా గోపికి పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ



### వారి సంక్షేమమే పోలీసుల లక్ష్యం

### మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

### ఆదివాసీ లతో కలిసి సంహపంక్తి భోజనం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ఆదివాసి కుటుంబాలకు పోలీసులు అండగా ఉంటారని, ఆదివాసీలు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయిలో ఉండాలని, వారి సంక్షేమ పోలీసుల లక్ష్యం అని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ లు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ (బెజ్జాల) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించి, ఆదివాసీ గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, చీరలు, దోతులు, లుంగీల పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ ఐపిఎస్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ లు హాజరైయ్యారు. వారిని ప్రజలు వారి సంప్రదాయ డప్పు వాయిద్యాలతో సంప్రదాయం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీసీపీ ఏ భాస్కర్ ఐపిఎస్ మాట్లాడుతూ, ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయమని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని, తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియొగం చేసుకోవాలన్నారు. పిల్లల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ వసతి గృహాలు కలవు అని, అందులో చేర్పించి, చదివించాలని సూచించారు. సెలవులలో ఇంటికి వస్తే వారిని సెలవుల అనంతరం మరల తిరిగి హాస్టల్ లకు తప్పక పంపించాలని, అప్పుడే వారు మంచిగా చదువుకొని, ఉద్యోగాలు సాధించి, ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని, వారి పిల్లలు చదువుకొని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటుందని, గిరిజనులకు ఎల్లవేళలా క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు అందుబాటులో ఉండి, వారికి ప్రతి విషయంలో తోడ్పాటును అందిస్తూ, వారి ఉన్నతికి కృషిచేయాలని సూచించారు. గిరిజనులకు విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించి, వారి ఉన్నతికి తోడ్పడడానికి పోలీస్ శాఖ ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ లబ్ధి కార్యక్రమాలను గిరిజనులకు చేర వేయడానికి పోలీస్ శాఖ, సంసిద్ధంగా ఉందనన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, కొన్ని సంఘ విద్రోహ శక్తులు వారిని ప్రలోభాలకు గురిచేసి, చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారని, వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని, సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని పోలీసులను సంప్రదించాలన్నారు. ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని, గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలీసులకు తెలియచేయాలని తెలిపారు. అభివృద్ధి వైపు అదివాసీలు దృష్టిసారించాలని, మారుమూల గ్రామాలను సందర్శించి, ప్రజలకు మరింత చైతన్య పరచాలన్నారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజన గ్రామాల్లో పర్యటించాలని, స్థానిక సమస్యలను తెలుసుకోని, వెంటనే పరిష్కరించే మార్గాన్ని అన్వేషించాలని సూచించారు. ప్రజలకు కేవలం శాంతిభద్రతల సమస్య కాకుండా ఇతర సమస్యలున్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి, సమస్యలు వివరించి నట్లయితే వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో సమస్యల పరిష్కారనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ కుమార్ స్వామి, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,ప్రజలు, కుల పెద్దలు పాల్గొన్నారు.




## కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని, రావినూతల గ్రామంలో జరిగిన ముగ్గుల పోటీలు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ , దుగ్గి హనుమంతరావు అండ్ అదర్స్, రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగినటువంటి సంక్రాంతి సంబరాలు కానుకగా ముగ్గుల పోటీలు నిర్వహించినారు రావినూతల గ్రామంలో మహిళలు చిన్నారులు పాల్గొని సంక్రాంతి ముగ్గులు గంగిరెద్దులు, చెరుకు గడలు గాలిపటాలతో, గ్రోమోర్ కంపెనీల లోగోలతో అంగరంగ వైభవంగా మహిళలు ముగ్గులు రంగవల్లులు వేసినారు . మహిళలు సుమారు 80 మంది పాల్గొన్నారు వీరిలో మొదటి బహుమతిగా భానోతు శైలజ, రెండవ బహుమతిగా గుగులోతు కళ్యాణి, మూడవ బహుమతిగా బానోతు స్వప్న, నాలుగవ బహుమతిగా ఎర్రగాని జ్యోతి, బహుమతులు గెలుచుకున్నారు, ప్రతి ఒక్కరికి ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేసినారు. కార్యక్రమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఖమ్మం జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ పుప్పాల ఫణి రామ్ కుమార్, జూనియర్ అగ్రోమిస్ట్ బత్తుల వెంకటేష్, దూదిమెట్ల మధుసూదన్ రావు, గుత్తా నాగేశ్వరరావు, చెన్నా లక్ష్మి నితిన్, రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు జానబోయిన గురవయ్య , దొండపాటి సత్యనారాయణ , చేబ్రోలు మల్లికార్జునరావు, కొమ్మినేనిఉపేంద్ర, యర్రగని నాగరాజు, గుగులోతు నరేష్ , వట్టి కొండ రామకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
11-01-2025


# భక్తి శ్రద్ధలతో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

## భక్తుల రద్దీతో కిటకిట లాడిన దేవాలయాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సూర్యభగవానుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశి నే ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి గా పిలుస్తారు. శ్రీ మహావిష్ణువు గరుడ వాహనదారుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని భావిస్తారు. ఈ ఒక్క ఏకాదశికి శ్రీహరిని దర్శిస్తే మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పుణ్యం లభిస్తుందని చెబుతారు. ముక్కోటి ఏకాదశి రోజును పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, పంచముఖి హనుమాన్ దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం,పట్టణంలోని మరిన్ని వైష్ణవ దేవాలయాలను శుక్రవారం అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఉత్తర ద్వారం గుండా అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారు జాము నుండే శ్రీహరి ని దర్శించుకున్నారు. పట్టణంలోని భక్తులు మహిళలు అయ్యప్ప స్వాముల దర్శనాలతో పండుగ వాతావరణం నెలకొంది. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనం ప్రజలు క్యూ లైన్ లో వేచి ఉండి స్వామి వారిని దర్శించు కున్నారు. తెల్లవారు జాము నుండే భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి రాగా, భక్తులతో క్యూ లైన్లు కిక్కిరిసి పోయాయి. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ఉత్తర ద్వార దర్శనానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ దంపతులు,ఏరియా సింగరేణి జిఎం జి దేవేందర్ దంపతులు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించగా, పూజా కార్యక్రమాలలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుండే ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉత్తర ద్వారం గుండా స్వామి వారి దర్శనం కల్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రాగా క్యూ లైన్ లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా పోలీసులు, ఎస్ అండ్ పిసి సిబ్బంది, ఆలయ వాలంటీర్లు, సేవా సభ్యులు తమ సేవలను విని యోగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం సాఫీగా సాగేందుకు నిరంతరం కృషి చేశారు. ఈ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ సీఐ శశిధర్ రెడ్డి నేతృత్వంలో ఎస్ఐ రాజశేఖర్ బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి, స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో రామగుండం సిపి ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్ లు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు మ. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన సిపి, డిసిపి లను ఆలయ పూజారులు కృష్ణ కాంతాచార్యులు ఘన స్వాగతం పలికారు. బ్రహ్మంగారి ఆలయం తో పాటు పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు .ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధనగిరి అనంత చార్యులు, నరసింహచార్యులు, కృష్ణ కాంత్ చార్యులు మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం లభిస్తుందని తెలిపారు.

## సింగరేణి పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే పురుషోత్తం అధ్యక్షతన వహించగా, పోటీలో 128 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే పురుషోత్తం మాట్లాడుతూ, ముగ్గుల పోటీలలో పాల్గొని, ప్రతిభ కనపరచి, విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలకు జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, దయాకర్, ఏ.శ్రీనివాస్, జయశ్రీ, దేవి, అనిత, మాధవి, అనుపమ, కల్పలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

### ఆనందోత్సవాలతో జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలుగు ప్రజలు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ జి సంజీవ్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బొమ్మల కొలువు పెట్టి అనంతరం చిన్నపిల్లలకు రేగి పండ్లు, పూలతో బోగి స్నానం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు, మహిళలు రంగురంగుల ముగ్గులు వేయగా, బాలురులు గాలిపటాలు ఎగరవేసి, ఆనందంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు వేసిన హరిదాసు వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ జి సంజీవ్ మాట్లాడుతూ, ముందుగా అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి, మకర సంక్రాంతి, సంక్రాంతి మూడు రోజులు అందరూ ఘనంగా పండుగ జరుపుకుంటారని తెలిపారు. సంక్రాంతి పండుగ తెలుగు ప్రజలు మూడు రోజులు జరుపుకునే చాలా విశిష్టత కలిగిన పండుగ అని తెలిపారు. పశువులను లక్ష్మీ స్వరూపాలుగా భావించి, అందంగా అలంకరించి, పూజిస్తారన్నారు. అలా చేయడంతో సంపద వృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసిస్తారని తెలిపారు. ఎద్దు, కోడి పందాలు ఆడుతూ, ధాన్యం, వస్త్రాలు దానం చేస్తారన్నారు. పిండివంటలు వండుకొని ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకుంటారన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వీరిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్, ప్రైమరీ ఇంచార్జ్ సౌజన్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ పల్లవి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలను విజయవంతం చేయండి

### జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జనవరి 12న స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు,జిల్లా క్రీడాకారులు, సంఘాల నాయకులు సకాలంలో హాజరై, వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## ఆనందోత్సవాలతో జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలుగు ప్రజలు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ బోగి మంటలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నపిల్లలకు రేగి పండ్లు, పూలతో బోగి స్నానం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు, మహిళలు రంగురంగుల ముగ్గులు వేయగా, బాలురులు గాలిపటాలు ఎగరవేసి ఆనందంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ, ముందుగా అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి, మకర సంక్రాంతి, సంక్రాంతి మూడు రోజులు ఘనంగా పండుగ జరుపుకుంటారని తెలిపారు. సంక్రాంతి పండుగ తెలుగు ప్రజలు మూడు రోజులు జరుపుకునే చాలా విశిష్టత కలిగిన పండుగ అని తెలిపారు.పశువులను లక్ష్మీ స్వరూపాలుగా భావించి, అందంగా అలంకరించి, పూజిస్తారన్నారు. అలా చేయడంతో సంపద వృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసిస్తారని తెలిపారు. పిండివంటలు వండుకొని ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకుంటారన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వీరిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ రవి, సి బ్యాచ్ ఇంచార్జ్ సంపత్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ తిరుమల, పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.


## పెండింగ్లో ఉన్న డీఎలను ప్రకటించాలి టీఎస్ యుటిఎఫ్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

పెండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు బోనకల్ జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కేజీబివి ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని , రెసిడెన్షియల్ పాఠశాల సమయ సారణిని మార్చాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, సమగ్ర సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రశ్నించే గొంతుక ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరొక మారు శాసనమండలికి పంపించాలని ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు మండల అధ్యక్షుడు సిహెచ్ రంగారావు, కోశాధికారి జల్లా కోటయ్య, సీనియర్ నాయకులు నాగ మహేష్, మండల కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, కే సురేష్ వి. రామారావు పి. రాణి, అల్వాల.నాగేందర్ ,ఎన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు యు. గంగాభవాని నరేంద్ర సింహ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## దేవరపల్లి దేవి రెడ్డి జ్ఞాపకార్థం గ్రామానికి నీటి సరఫరా



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పందిళ్ళపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం కీర్తిశేషులు శ్రీ దేవరపల్లి దేవి రెడ్డి జ్ఞాపకార్థం వారి తనయుడు దేవరపల్లి సుధాకర్ రెడ్డి తన ఇంటి ఆవరణలో బోరు ద్వారా నీటి సరఫరా చేయనున్నట్లు గ్రామ పెద్దలు ఇనుకుళ్ళ నాగ సురారెడ్డి తెలియజేశారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని గ్రామ ప్రజల, గ్రామపంచాయతీ సౌకర్యార్థం ట్యాంకర్లకు నీటిని ఉచితంగా అందించనున్న సుధాకర్ రెడ్డిని అభినందించారు. గ్రామంలో శుభకార్యములకు గ్రామపంచాయతీ మొక్కల పరిరక్షణకు తమ ఇంటి వద్ద ఉచితంగా ట్యాంకర్లకు నీరు అందించనున్నట్లు దాత సుధాకర్ రెడ్డి తెలియజేశారు. గ్రామంలోని ఎటువంటి కార్యక్రమానికైనా నీటిని తీసుకెళ్లవచ్చు అని గ్రామ ప్రజలకు సూచించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, గ్రామ పెద్దలు వాకా వీరారెడ్డి, చల్లా వెంకటేశ్వర రెడ్డి, లింగం రాంబాబు, మండే చంద్రయ్య పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని






సంక్రాంతి పండుగ సందర్భంగా యు.పి.ఎస్ సీతంపేట లో సహదేవ్ ఆధ్వర్యంలో నాగలక్ష్మి మేడమ్ పర్యవేక్షణలో ముగ్గుల పోటీలు గణనీయంగా నిర్వహించారు.విద్యార్థులకు బహు మతులను ఈ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య స్పాన్సర్ చేశారు. మొదటి బహుమతి బూర స్నేహ వర్షిణి, ద్వితీయ బహుమతి గా ఆవుల భవ్యశ్రీ, తృతీయ బహు మతి శానం సౌజన్య మరియు ముగ్గుల పోటీలల్లో పాల్గొన్న విద్యార్థు లందరికి బహు మతులు ప్రదానం చేయబడినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సహదేవ్ సంక్రాంతి ఔన్నత్యాన్ని, సంస్కృతి గురించి సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సైదమ్మ, గ్రామ సమఖ్య మహిళలు ఉమ, వెంకమ్మ,గ్రామ మహిళలు ,విద్యార్థినీలు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యలపై ప్రజలకు వివరిస్తూ సిపిఎం పార్టీ విస్తృత ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బోనకల్ గ్రామంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గురువారం ఫండ్స్ క్యాంపియన్ కార్యక్రమం ప్రారంభించారు. సభ్యులు ప్రతి ఇంటికి వెళుతూ పార్టీ యొక్క ప్రాధాన్యత, ప్రజా సమస్యల సిపిఎం పార్టీ ప్రజల కోసం చేసే పోరాటాల గురించి వివరిస్తూ ఫండ్స్ యొక్క ప్రాధాన్యత తెలియజేస్తూ ప్రజల వద్ద నుండి ఫండ్స్ వసూలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కిలారు సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు బిల్లా విశ్వనాథం, భూక్య జాలు,పార్టీ సభ్యులు చెన్నా లక్ష్యాద్రి, గద్దె రామారావు, గడ్డి కొప్పుల పుల్లయ్య జాన్ సైమన్, గుగు లోతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రూర్ పెద్ద చెరువులో గుర్తుతెలియని మహిళా మృతదేహం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలోని రుద్రూర్ గ్రామ పెద్ద చెరువులో శుక్రవారం ఉదయం గుర్తు తెలియని మహిళా మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. చెరువు కట్టపై నుంచి వెళ్తున్న స్థానికులు నీటిలో తెలియాడుతుండగా మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. స్థానికంగా సమీప గ్రామాల్లో ఎవరైనా కనబడకుండా పోయిన వారు ఉన్నారో అనే వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సబ్ స్టేషన్లలో నెలవారి మరమ్మత్తుల కొరకు గాను నేడు ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో 2గంటలపాటు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్ పేర్కొన్నారు.రెంజల్ మండలం లోని దండిగుట్ట గ్రామంలో ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ లో 3నుంచి 5గంటల వరకు బోధన్ మండలంలోని ఏరాజ్పల్లి ,ఊట్పల్లి, కల్దుర్కి గ్రామాలలో సాయంత్రం 3 నుండి 5గంటల వరకు, రెంజల్లో ఉదయం 11 గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు,పరిశ్రమ యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ప్రతి నెల రెండవ శనివారం విద్యుత్ మరమ్మత్తుల కొరకు విద్యుత్ సరఫరాను రెండు గంటల పాటు నిలిపివేయునట్లు ఆయన తెలిపారు.

TIMES OF VARTHA (11-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/11/2025 6:13 AM Page 7



## ఎంపీపీ ఎస్ అర్జున వాడ స్కూల్లో ముగ్గుల పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి ఎంపీపీ ఎస్ అర్జనవాడ స్కూల్లో విద్యార్థులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. పాఠశాల హెచ్ఎం ప్రేమ్ గిరి, ఉపాధ్యాయులు గోపికృష్ణ, ఉపాధ్యాయురాలు సంధ్యారాణి, విజయలక్ష్మి, రాజేందర్, లావణ్య, ఈ కార్యక్రమంలో విద్యార్థులు ముగ్గుల పోటీలో ఆనందోత్సవాలలో ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకున్నారు.

## ఎంపీ చామలకు విమర్శించే స్థాయి
# బిఆర్ఎస్ పార్టీ శ్రీధర్ రెడ్డి స్థాయి కాదు

**హైకోర్టు అడ్వకేట్ యుగంధర్**
**టిపిసిసి ఎస్సీ సెల్ కరీంనగర్ పులిగిల్ల బాలయ్య**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శించే స్థాయి వివిధ పార్టీలు మార్చి బిఆర్ఎస్ పార్టీలో చేరిన శ్రీధర్ రెడ్డికి వ్యక్తిగత విమర్శలు చేసే స్థాయి లేదని హైకోర్టు అడ్వకేట్ ఫోరం నాయకులు యుగంధర్, టిపిసిసి ఎస్సీ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ భలే జహంగీర్ లో విమర్శించారు. విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలలో పనిచేస్తూ అంచలంచలుగా గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎదిగిన మహా నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అని అభివర్ణించారు. గత అసెంబ్లీ ఎన్నిక ల్లో కాంగ్రెస్ చేతిలో చితికిలబడ్డ టిఆర్ఎస్ నాయకులు వారి అగ్ర నాయకుల ముందు పేరు, మెప్పు సంపాదించుకోవాలన్న లక్ష్యంతో కుహాన రాజకీయాలు చేయడం సబబు కాదని శ్రీధర్ రెడ్డి పై నిశితంగా విమర్శించారు. శ్రీధర్ రెడ్డి గతంలో తను చేసే ఉద్యోగ విరమణ తదనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి కేవలం ఎనిమిది వేల ఓట్లు సంపాదించుకోలేకపోయాడని, తదనంతరం అతని ఉనికి కోసం 2002లో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని, 2022లో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైద్య మౌలిక సదుపాయాల కమిషన్ చైర్మన్ గా విధులు నిర్వహించి తదనంతరం బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఉంటూ 2024 పార్లమెంట్ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి రెండు లక్షల పైచిలుకు కోట్లతో బిజెపి, బి ఆర్ ఎస్ అభ్యర్థులపై విజయం సాధించిన వ్యక్తి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్న విషయాన్ని మరిచి అవాకులు చివాకులు పలుకుతూ స్థాయిని మరిచి చామల కిరణ్ కుమార్ రెడ్డి పై విమర్శించడం సహేతుకుము కాదని వివరించారు. ఇప్పటివరకు భవనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్య వహించిన బిజెపి ఎంపీ ఏనాడైనా ప్రజా సమస్యలపై గళం విప్పాడా, అంతేగాక టిఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడ్డ దాఖలాలు చూపించి విమర్శించాలని హితవు పలికారు. ఎన్నికైన అనతి కాలంలోనే పార్లమెంట్ స్థాయి నాలుగు కమిటీలలో సభ్యులుగా ఎన్నిక య్యారని, అంతేగాక హైదరాబాద్ విజయవాడ, హైదరాబాద్ హనుమకొండ జాతీయ రహదారులు అండర్ పా బ్రిడ్జిల నిర్మాణం కోసం కేంద్ర రహదారుల మంత్రి కడ్గరితో నిధులు మంజూరు చేయించడమే గాక హైదరాబాద్ హనుమకొండ జాతీయ రహదారిలో ఆరు పాసుల ఫ్రిడ్జిల నిర్మాణం, అదేవిధంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిలో ఐదు అండర్ బ్రిడ్జిల నిర్మాణాల కోసం మంజూర్ పొందార న్నారు. పార్లమెంట్లో జరుగుతున్న సమావేశాలలో నూతనంగా ఎంపికైన ఎంపీ అయినప్పటికీ సమస్యల సాధన కోసం ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ ప్రశంసలు పొందుతున్న విషయం తెలిసిందే కదా అని అన్నారు. అంతేగాక ఏఐ సి సి అధికార ప్రతినిధిగా, టిపిసిసి అధికార ప్రతినిధిగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అధికార దుర్వినియోగం, రాష్ట్రానికి దివాలా తీసేందుకు చేసిన దుబార ఖర్చులపై ఎప్పటికప్పుడు గళమెత్తుతున్న విషయం రావుల శ్రీధర్ రెడ్డికి తెలియదా అని హెచ్చరించారు. ఏదేమైనా ఒక ప్రజా నాయకుడి పై విమర్శలు చేసే ముందు తాను తన రాజకీయ జీవితంలో మార్చిన పార్టీలు, రాజకీయ గుర్తింపు కోసం చేరిన పార్టీలో ప్రజల కోసం చేసిన సేవ వాటన్నిటిని వివరిస్తూ స్వశక్తితో అంచలం చెలుగా ఎదిగి క్రియాశీల రాజకీయాల్లో గ్రామీణ స్థాయి నుండి ఢిల్లీ ఎసిసి ఆఫీసుకు చేరిన మహానాయకుడిని విమర్శిస్తే ప్రతి నిమిషం తప్పవని హెచ్చరించారు. తెలంగాణకు కావలసిన ఐపిఎస్ పోస్టుల కేటాయింపులో పార్లమెంట్లో గళ మెత్తిన నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి అని గుర్తు చేశారు.

## హెూం గార్డు దాసరి శ్రావణ్ కుమార్‌ను అభినందించిన రామగుండం సిపి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సామాజిక సేవలకు గాను బహుజన సాహిత్య అకాడమీ చే ఇటీవల అంబేద్కర్ జాతీయ పురస్కారం అందుకున్న పట్టణానికి చెందిన పోలీస్ హెూం గార్డు దాసరి శ్రావణ్ కుమార్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి అభినందించారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శ్రావణ్ కుమార్ ను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపి ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి మాట్లాడుతూ, మందమర్రి పోలీస్ స్టేషన్లో హెూం గార్డుగా విధులు నిర్వహిస్తున్న శ్రావణ్ కుమార్ నిర్వహించిన సామాజిక సేవలు, రక్తదానం, సామాజిక సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ శ్రావణ్ కు అంబేద్కర్ జాతీయ అవార్డుతో సత్కరించడం ఆనందదాయకమని తెలిపారు. శ్రావణ్ ఇదేవిధంగా మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏసిపి సుందర్ రావు, ఆర్ఐ దామోదర్, ఎంటిఓ ఆర్ఐ సంపత్ లు పాల్గొన్నారు.

## బిసిల న్యాయపరమైన హక్కులను పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బిసి ల న్యాయపరమైన హక్కులను పరిష్కరించాలని జాతీయ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై కూర్చొని, నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీలకు నామినేటడ్ పదవులలో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, చట్టం చేయాలని, బిసి ఫెడరేషన్లకు పాలకమండలి ఏర్పాటు చేసి, నిధులు మంజూరు చేయాలని, లక్ష కోట్లతో బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లకు చట్టబద్ధత కల్పించి, ఒక్కొక్క కార్పొరేషన్ లకు 2000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులలో, ప్రభుత్వ టెండర్ లలో బిసి లకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. హత్యాచార నిరోధక చట్టాన్ని బిసి లకు సైతం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, గౌరవ అధ్యక్షుడు కర్రె లచ్చన్న, నాయకులు డాక్టర్ బొడ్డు రఘునందన్, శాఖపురి భీమ్సేన్, శ్రీపతి రాములు, కీర్తి బిక్షపతి, గుండ రాజమల్లు, బండ సతీష్, ఆరిందుల రాజేశం, రామగిరి రాజన్న చారి, చంద్రగిరి చంద్రమౌళి, సిరిపురం రాజయ్య తిరుపతి లు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రామగుండం సిపి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, పాలచెట్టు పంచముఖి హనుమాన్ దేవాలయాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస, ఐపీఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపిఎస్ తో కలిసి దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయా ఆలయ పూజారులు గోవర్ధనగిరి అనంత చార్యులు, నరసింహ శాస్త్రి చార్యులు, డింగరి కృష్ణకాంత్ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు సిపి, డిసిపి లను స్వామివారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సిపి ఎం శ్రీనివాస్ ఐపీఎస్, ఐజి మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దేవదర్శనం కొరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులందరూ క్యూ పద్ధతి పాటిస్తూ, ప్రశాంతంగా దైవదర్శనం చేసుకోవాలన్నారు. ప్రజలందరూ ప్రశాంతంగా, సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని, అందరిపై భగవంతుడికి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## విజయ్ హై స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని స్థానిక విజయ్ హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముబారక్ నగర్ లో గల ఈ పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అద్దం పట్టే విధంగా సంక్రాంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులు భోగి మంటలు వేగా ఎడ్ల బండిలో ధాన్య రాశులు తీసుకుని రైతన్న రావడం, డూ డూ బసవన్న అంటూ గంగిరెద్దులను ఆడిస్తూ.. హరినామ సంకీర్తనం చేస్తూ హరిదాసు బిక్షటన, ముచ్చట గొలిపే బిక్షాటన, భోగిపండ్లతో చిన్ని చిన్ని పాపాలను ఆశీర్వదించడం, ఇస్తినమ్మ వాయనం.. పుచ్చుకుంటినమ్మా వాయినం అంటూ విద్యార్థినులు మహిళా ఉపాధ్యాయులకు నోములు పంచారు. పిండి వంటలు రుచి చూస్తూ బాలురు గాలిపటాలను ఎగురవేశారు. అంతేకాకుండా సంక్రాంతి పాటలపై విద్యార్థి విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఆనంద ఉత్సవాల మధ్య సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత, కోశాధికారి సిహెచ్ లలితా దేవి, సభ్యులు తారా చౌదరి, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో సత్తా చాటిన విద్యార్థులు...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

స్వామి వివేకానంద యువజన ఉత్సవాలలో భాగంగా జాతీయ సేవా పథకము కాకతీయ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రీడోత్సవాలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ విద్యార్థులు వివిధ ఈవెంట్లలో తమ సత్తా చాటారు. జిల్లాలోని 40 ఎన్ఎస్ఎస్ యూనిట్లు పాల్గొన్న ఈ క్రీడోత్సవాలలో కళాశాలకు చెందిన రిషిక, క్లాసికల్ డాన్స్ లో ప్రథమ బహుమతిని, జానపద నృత్యంలో సాత్విక బృందం, మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే పోస్టర్ పెయింటింగ్ విభాగంలో మెహరతి తృతీయ స్థానాన్ని పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం విద్యార్థుల సమక్షంలో అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో క్రీడలను నిర్వహించిన ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించాలని, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జే స్వాతి,కిరణ్ కుమార్, సాదికలి, చొప్పరి శ్రీనివాస్, పర్వీన్ బేగం, రియాజ్, భార్గవి, బి శ్రీను, సరిత, సురేందర్, నవీన్, సృజన, నాగేశ్వరరావు, అప్రోచ్ శ్రవణ్, యాకన్న, రవి లక్ష్మి, భాగ్యలక్ష్మి సత్యనారాయణ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన బాలాజీ ఆలయాలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారంబాన్సువాడపట్టణంతోపాటు ,నియోజకవర్గంలోని అన్ని బాలాజీ మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత కాలం నుండి స్వామివారికి సుప్రభాత సేవలు, అభిషేకాలు,గోవిందనామ స్తోత్రాలతో అర్చనలు, మంగళ నీరాజన లు నిర్వహించారు. నేడు ఉత్తర ద్వారం ద్వారా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే ముక్కోటి దేవతలనుదర్శించుకున్నప్రాప్తంఉంటుందని, ఆ వెంకటేశ్వర స్వామి భక్తుల సర్వ కోరికలు తీరుస్తాడని భక్తుల ప్రగాఢనమ్మకం.భక్తులుస్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయాలనుతోరణాలతో,విద్యుత్దీపాలతోఅత్యంత సుందరంగా కమిటీ సభ్యులు అలంకరించారు. భక్తులకు అన్ని వసతులుకల్పించారు.బాన్సువాడ పట్టణంలోని కోట గల్లి వెంకటేశ్వర స్వామి, తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం బీర్కూర్, తోపాటు ఇబ్రహీంపేట గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి.ఈకార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి భక్తులు, అమ్మ స్వాములు, యువతి, యువకులు,హిందూబంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులయ్యారు.

## ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన మండల బిజెపి కిసాన్ మోర్చా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



తెలంగాణ రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం బిక్కనూర్ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు సందు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఎలక్షన్లకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఎకరాకు 15000 రూ. లు ఇస్తామని చెప్పి మాట మార్చారు. అలాగే కౌలు రైతులకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. వడ్లకు బోనస్ 500 రూపాయలు ఇస్తామని మాట మార్చారు. సంవత్సరం పూర్తయిన కాని ఇప్పటికీ పంట బీమా లేదు, రైతు భీమా లేదు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా హామీలు నెరవేరే వరకు పోరాడటం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి అత్వెల్లి తిరుమలేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డి గారి రమేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ప్రమీల, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి లింగారెడ్డి, ఉపాధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మాలే లక్ష్మి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కదారి రాకేష్, ప్రవీణ్ చారి, నరేందర్, చంద్రం, రాఘవరెడ్డి, ప్రవీణ్ గౌడ్, అమృత రెడ్డి, రాములు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/11/2025 6:13 AM Page 8



## ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలను విజయవంతం చేయండి

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో శనివారం ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వేడుకలకు ప్రజలు, సంఘాల నాయకులు సకాలంలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

## ఆల్విన్ కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు చూడ చక్కని రంగు రంగు ల ముగ్గులతో అలరించారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి, వెంకటేశ్వరరావు లు బహుమతులు అందజేశారు.

## అల్లాపూర్‌లో ఘనంగా గరీబ్ నవాజ్ రహమతుల్లా ఉర్సు ఉత్సవాలు

### పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బోరబండ అల్లాపూర్ సఫ్దర్ నగర్ కేజీఎన్ నగర్లో లో ఖాజా గరీబ్ నవాజ్ రహమతుల్లా అలై 813వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి స్థానిక నాయకుడు యూత్ వైస్ ప్రెసిడెంట్ నజీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన ఈ ఉత్సవాలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఖలీల్, కరీం, గౌస్, జమీర్, మోయుజుద్దీన్ , సుంకన్న, వాజిద్ పాషా, విట్టల్ రెడ్డి, శివ చౌదరి, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లవి స్కూల్ మూడవ వార్షికోత్సవ వేడుకలు...

### ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు, సంబరంగా ఆడి పాడిన విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లిలోని పల్లవి స్కూల్లో మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫిజియోథెరపిస్ట్ గంప నాగేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల పైనే ఉందని అన్నారు. స్కూల్లో కేవలం పాఠాలు మాత్రమే ఉపాధ్యాయులు చెప్తారని భవిష్యత్తు లో ఎలా ఎదగాలనేది తల్లిదండ్రులే నేర్పించాలని సూచించారు. పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడు తల్లిదండ్రులు వారి పట్ల ఎలా వ్యవహరిస్తారో పెద్దయ్యాక తల్లిదండ్రుల పట్ల కూడా పిల్లలు అలానే వ్యవహరిస్తారని గుర్తు చేశారు. విద్యార్థుల్లో చదువు తోపాటు మేధో శక్తిని పెంచే కార్యక్రమాలను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. పిల్లలందరూ మంచిగా చదువుకొని దేశానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ వార్షికోత్సవంలో చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లేష్ దోర్ల, డైరెక్టర్ రవి చంద్ర దోర్ల ప్రిన్సిపల్ రాధిక పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు..



## తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అలంకరణ


- వైకుంఠ ఏకాదశి వేకువ జాము నుండి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనాలు
- స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్న మాజీ మంత్రులు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం
- భక్తులను ఆకట్టుకున్న జల నారాయణస్వామి కొలను దీపాలంకరణ
- మిరమిట్లు గొల్పే స్వర్ణగిరి ఆలయం అద్భుతమైన ఏర్పాట్లు..
- క్యూ లైన్లలో పోటెత్తిన భక్తులు..
- అద్భుతంగా స్వాగతాలు పలుకుతూ విఐపిలకు దర్శనాలు కల్పిస్తున్న వ్యవస్థాపక ధర్మకర్త మైనంపల్లి మురళీకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి









వైకుంఠ వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అంగరంగ వైభవంగా అలంకరించారు. దీపాలంకరణతో స్వర్ణ గిరి ఆలయం మిరు మిట్లు కోల్పోతుంది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వ్యవస్థాపక ధర్మకర్త మైనంపల్లి మురళీకృష్ణ వైకుంఠ ఏకాదశి 12 గంటల ఐదు నిమిషాలకు ప్రారంభం కానున్న సందర్భంగా వైకుంఠ ద్వారాన్ని తెరిచారు. పూజ కైకర్యాలను నిర్వహించి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు శ్రీవారి అద్భుత దర్శనాలను కల్పించడం ప్రారంభించారు. సూర్యుడు ధర్మమాసంలో రాయడం లోకి అడుగుపెట్టే సమయానికి ముందు వచ్చే ఏకాదశి వైకుంఠ ఏకాదశి అత్యంత పవిత్రమై సందర్భాన స్వర్ణగిరి దేవాలయంలో కొలువై ఉన్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి కె.జానారెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు దర్శించుకున్నారు. కలియుగ వైకుంఠంగా స్వర్ణగిరి దేవాలయం తిరుమల క్షేత్రానికి తలపిస్తుందన్నారు. ఉదయం నుండి వేద ప్రాంతాల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తులు భక్తిశ్రద్ధలతో గోవింద నామాన్ని స్మరిస్తూ క్యూలైన్లో నిలబడి క్రమశిక్షణ పాటిస్తూ కలియుగ దైవాన్ని దర్శించుకున్నారు. దేవాలయ శాశ్వత ధర్మకర్తలైన మైనంపల్లి రామారావు, మురళి కృష్ణలు అద్భుతమైన తిరుమల తిరుపతి తరహాలో చేసిన ఏర్పాట్లను చూసి భక్తులు ఆశ్చర్యకతులవుతున్నారు. తమందరం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉన్నట్లుగా భావిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో బి.ఆర్.ఎస్ మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మైనపల్లి గోపి శ్రీనివాస్ యాదవ్ ను స్వాగతం పలికారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి కే జానారెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో కొలువైన కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆయనకు బెల్లంతో తులాభారంలో బంగారాన్ని సమర్పించుకున్నారు.భువనగిరి బస్టాండ్ లో కొత్త బస్సులను ప్రారంభించిన అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజ నిర్వహించారు. వీరి దర్శనాల అనంతరం ఆలయ పండి తులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. తగనంతరం వారు ఆలయాల పరిసరాలను సందర్శించారు, వైకుంఠ ఏకా దశి ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. రాబో యే రోజుల్లో స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందనున్నదని తెలిపారు. మాజీ మంత్రి జానారెడ్డి వెంట మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ పాల్గొనగా బిఆర్ఎస్ మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట అఖిలభారత యాదవ్ సంగం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు గుండె బోయిన అయోధ్య యాదవ్, విద్యావంతుల వేదిక నాయకులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ లు పాల్గొన్నారు. అదేవిధంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోచంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్‌ల జీతాల పెంపు పై అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్పల్లి నియోజకవర్గం లోని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ఆశ వర్కర్స్ ఎన్నో ఏళ్ళు గా పేద ప్రజలను, గర్భిణీ స్త్రీలను కంటికి రెప్పలా చూసుకుంటూ సేవలు అందిస్తున్న ఆశలకు కనీస వేతనాలు 18000రూ పిక్స్‌డ్ వేతనం గా ఇవ్వాలని అన్నారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీలో సమావేశాలలో ఆశల సమస్య పై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశాల పక్షాన మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆశలకు కనీస వేతనం రూ18000 ఇవ్వాలని లేని పక్షంలో ఆశలను, కార్మికలను ఏకం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశ లీడర్లు అనిత, సబియా ఆశలు వినోద, పుష్ప, భాగ్యలక్ష్మి, ఎం లలిత,పద్మమ్మ, రేణుక, మంజుల, కవిత, అపర్ణ,రాజేశ్వరి, స్రవంతి, శ్వేతా, అనూష తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షురాలుగా తాళ్లూరి మౌనిక సురేష్ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణలో బీజేపీ సంస్థాగత ఎన్నికలపై తీవ్రమైన దృష్టి పెట్టింది.పార్టీని బలోపేతం చేసేం దుకు మండల అధ్యక్షులను ప్రకటించింది. మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన తాళ్లూరి మౌనిక సురేష్ బిజెపి మండల అధ్యక్షురాలిగా నియమితులైనట్టు జిల్లా అధిష్టానం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు మౌనిక మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గ్రామ బూత్ అధ్యక్షులు,మండల నాయకులు జిల్లా,రాష్ట్ర నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అనడానికి ప్రత్యక్ష ఉదాహరణగా తన నియామకమే ఒక ఎగ్జాంపుల్ అని చెప్పారు,దళిత మహిళనైన తనని కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీకి మండల అధ్యక్షురాలుగా నియమించటం చాలా గర్వకారణంగా ఉందని ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ దినదినాభివృద్ధి చెందుతుందని అదే విధంగా బోనకల్ మండలంలో గ్రామ గ్రామాన ప్రతి పోలింగ్ బూత్ లో కూడా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.తాళ్ళూరి మౌనిక గతంలో మండల అధ్యక్షులుగా పని చేసిన తాళ్లూరి సురేష్ సతీమణి, నూతన మండల అధ్యక్షురాలిగా ఎన్నికైన మౌనికను బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఘనంగా శాలువతో సత్కరించారు.మండలంలో పార్టీ అభివృద్ధి కృషి చేయాలని తెలిపారు.మౌనికకు పలువురు బిజెపి మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణా, విక్రయిస్తున్న నిందితుల అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని అక్రమంగా తరలిస్తూ, అముతున్న ఇద్దరు నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకోవడం జరిగిందని కాసీపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి ఆదేశాలతో కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కల్వరి చర్చ్ ఎదురుగా ఉన్న టేకు చెట్లలో మందమర్రి కి చెందిన ఇద్దరు యువకులు నిషేధించబడ్డ గంజాయిని కల్వర్ చర్చి ఎదురుగా టేకు చెట్ల కింద, బల్లార్ నుంచి నిషేధించబడ్డ గంజాయిని తీసుకువచ్చి, అమ్ముతుండగా వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితులు మందమర్రి కి చెందిన సహాని సందీప్ (22), మందమర్రి కి చెందిన ఉన్ని పవన్ (24) లుగా గుర్తించి, వారి వద్ద నుండి 140 గ్రాముల గంజాయి, ఒక పల్సర్ బైక్, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం పంచనామ నిర్వహించి, వీరిపై కాసిపేట పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు తెలిస్తే, తక్షణమే పోలీసులకు, కాసీపేట ఎస్ఐ నెంబర్ 8712656571నకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి అమ్మిన, తీసుకున్న, సరఫరా చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
11-01-2025


## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో 'వైకుంఠ ఏకాదశి'

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి





యాదాద్రి భువనగిరి జిల్లాలోని పుణ్యక్షేత్రమైన 'యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి' దేవాలయంలో 'వైకుంఠ ఏకాదశి' సందర్భంగా పూజలు నిర్వహించారు. వేడుకలలో ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు లకు ఆలయ ఈఓ భాస్కరరావు మెమెంటోలను అందజేశారు.

## టాలీవుడ్ యాక్టర్ బిందు చంద్రమౌళికి (పుష్ప -2 ఫేమ్) మరకత శివాలయానికి ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త – శంకర్‌పల్లి



శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామంలోని 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి టాలీవుడ్ నటి (పుష్ప–2 ఫేమ్) బిందు చంద్రమౌళిని ఆహ్వానించారు. ఆలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి శుక్రవారం నగరంలో నటిని మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అతి త్వరలో సమయం చూసుకొని శివాలయానికి వస్తానని నటి తెలిపినట్టు చైర్మన్ పేర్కొన్నారు.

## నూతనంగా ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో నూతనంగా యం.వి.ఆర్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్రారంభించడం జరిగింది. ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్రొప్రైటర్ మరీదు ఆంజనేయులు మాట్లాడుతూ మా వద్ద కూల్ మరియు నాన్ కూలింగ్ వాటర్ లభిస్తుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బ్యాంక్ మేనేజర్ అనిల్, డి.సి.సి.బి మేనేజర్ చైతన్య, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, చింతకాని మండలం కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు,వంకాయలపాటి సత్యం,పంచాయతీ కార్యదర్శి చిరంజీవి, ఆలస్యం బసవయ్య,నన్నక అప్పారావు, చావా అరుణ్, కంభం నాగేశ్వరావు, బైరు శ్రీరాములు,ఇమ్మడి కాశయ్య,ఎల్లంపల్లి నాగేశ్వరావు, ఆలస్యం రవి,ఏటుకూరి రవి,యరదేశి గోపాల్ రావు, మరియు బ్యాంక్ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది,నిర్వాహకులు ఆంజనేయులు, శివ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఊసరవెల్లి సిగ్గుపడేలా మాటమార్చిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)..

మరో పసివాడు ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని గుర్తుచేశారు. ఈ పాపం రేవంత్ సర్కారుదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దురదష్ట ఘటనను మరిచిపోకముందే ఎందుకు ఈ యూ టర్న్? దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి? అని నిలదీశారు.



# అర్హులందరికీ 'రైతు భరోసా'

(మొదటి పేజీ తరువాయి)..



భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయినందున.. ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యం ఉందని సీఎం రేవంత్ అన్నారు. ఆరోజు రాష్ట్ర ప్రభుత్వం.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి నాలుగు ప్రతిష్ఠాత్మకమైన పథకాలను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. కలెక్టర్లు ఈ నెల 15లోగా ఈ పథకాల అమలుకు కావాల్సిన సన్నాహకాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని అన్నారు. ఈ నెల 26 తర్వాత తాను జిల్లాలో పర్యటిస్తానన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్ర స్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందన్నారు. ఈ నెల 26న ప్రారంభించనున్న నాలుగు పథకాల అమలుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభలను నిర్వహించాలని అన్నారు. ఈ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను గ్రామ సభల్లోనే వెల్లడించాలన్నారు. గతంలో రైతుబంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందని సీఎం రేవంత్ అన్నారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని హెచ్చరించారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా సొమ్మును చెల్లించాలని, అదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాలని అన్నారు. ప్రతి జిల్లాకు, మండలానికి ఓ నోడల్ అధికారిని నియమించాలని, అధికారుల బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి అనర్హులను గుర్తించాలని ఆదేశించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా సొమ్మును చెల్లించాలని, వ్యవసాయానికి అక్కరకురాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలని అన్నారు.
రియల్ ఎస్టేట్ భూములు, లే–అవుట్ భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు. గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల రెవెన్యూ రికార్డులు, డీటీసీపీ లే–అవుట్ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా ఈ జాబితాలను తయారు చేయాలన్నారు. విలేజ్ మ్యాప్‌లతో పాటు అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి వీటిని ధ్రువీకరించుకుని, వీటిని గ్రామ సభలో ప్రచురించాలని చెప్పారు. రైతులు ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావొద్దని, పంట వేసినా.. వేయకున్నా.. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికీ రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు.

### 20 రోజులు ఉపాధి పనులు చేస్తేనే..

భూమి లేని నిరుపేద, ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించినట్లు సీఎం రేవంత్ చెప్పారు. ఆ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల నగదు సాయం అందిస్తామన్నారు. ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. ఇక కొత్త రేషన్ కార్డులను.. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే జారీ చేస్తామన్నారు. ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో రేషన్ కార్డులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో 'వన్ రేషన్– వన్ స్టేట్' విధానాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించాలన్నారు.ఇక ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించామన్నారు. అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. తొలి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇళ్లకు అరు?లైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల ఆమోదంతో ఈ అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రచురించాలన్నారు. సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు.

## కెటిఆర్, అర్విండ్ ఒత్తిడితోనే ఎఫ్ఇఒ సంస్థకు రూ.55కోట్ల బదిలీ

- ఎసిబి విచారణలో హెచ్‌ఎండిఎ మాజీ చీఫ్
- ఇంజినీర్ బిఎల్ఎన్‌రెడ్డి వాంగ్మూలం
- ఈకార్ రేసులో మాజీ అధికారిని
- విచారించిన అవినీతి నిరోధక శాఖ

హైదరాబాద్ : ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో హెచ్‌ఎండిఎ మాజీ చీఫ్ ఇంజినీర్ బిఎల్ఎన్ రెడ్డిని శుక్రవారం ఎసిబి విచారించింది. దాదాపు 6 గంటల పాటు జరిపిన విచారణలో పలు కీలక విషయాలను ఎ సిబి రాబట్టినట్టు తెలుస్తోంది. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ రి కార్డులను పరిశీలించిన ఎసిబి అధికారులు వాటిని బి ఎల్ఎన్‌రెడ్డి ముందు ఉంచి ప్రశ్నల వర్షం కురిపించారు. హెచ్‌ఎండిఎ నుంచి బదిలీ అయిన రూ.47.75 కోట్లపై ఎసిబి ఆరా తీసింది. పెనాల్టీ కింద చెల్లించిన రూ.8కోట్ల పైనా ఎసిబి వివరణ అడిగినట్లు సమాచారం. మాజీ మంత్రి కెటిఆర్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్‌కుమార్ స్టేట్‌మెంట్ ఆధారంగా ఎసిబి ప్రశ్నలను సంధించినట్లు తెలుస్తోంది. ఇందులో తన సొంత ప్రయోజనాలు ఏమీ లేవని ఎసిబి అధికారులకు బిఎల్ఎన్ రెడ్డి వివరించినట్లు సమాచారం. వారిద్దరి ఒత్తిడి వల్లనే ఈకార్ రేసు నిర్వహణ సంస్థ ఎఫ్ఇఒకు రూ.55 కోట్లకు సంబంధించి తాను ప్రొసీడింగ్స్ చేసిన ట్లు విచారణలో చెప్పినట్లు సమాచారం. నగదు బదిలీ చే స్తే భవిష్యత్తులో ఇరుక్కుపోతామని తనకు ముందే తె లుసని ఎసిబి అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. అ యినా అప్పటి పరిస్థితుల వల్లే నిబంధనలకు విరుద్ధంగా ముందుకు వెళ్లాల్సి వచ్చినట్లు చెప్పినట్లు సమాచారం. తాను ఎసిబి విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉ న్నానని, ఇడి అడిగిన ప్రశ్నలనే మీరూ అడుగుతున్నారని ఎసిబి అధికారులకు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఇడి అడిగిన ప్రశ్నలన్నిటికీ తాను సమాధానం ఇచ్చానని ఎసిబి విచారణలో బిఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని ఎసిబి అధికారులు బిఎల్ఎన్ రెడ్డికి చెప్పినట్లు సమాచారం.

## బెనిఫిట్ షోలు రద్దంటూ.. స్పెషల్ షోకు అనుమతులా?

(మొదటి పేజీ తరువాయి)..

అనుమతినిస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి మెమో జారీచేయడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో వేర్వేరు పిటిషన్‌లు దాఖలయ్యాయి. వీటిపై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది.

### చట్ట విరుద్ధంగా మెమో ఇచ్చారు..

సినిమాటోగ్రఫీ చట్టం, జీవో 120 రూల్స్‌కు విరుద్ధంగా తెల్లవారుజామున 4 గంటల షోకు అనుమతించడం చెల్లదని పిటిషనర్ల తరఫున న్యాయవాదులు మామిండ్ల మహేశ్, శ్రీనివాసరెడ్డి తదితరులు కోర్టు దృష్టికి తెచ్చారు. లైసెన్సింగ్ అథారిటీ కేవలం జిల్లా కలెక్టర్‌లకు, పోలీసు కమిషనర్‌లకు మాత్రమే ఉంటుందని.. అందుకు విరుద్ధంగా అధికార పరిధి కాకపోయినా హోంశాఖ ముఖ్యకార్యదర్శి మెమో జారీ చేశారని.. సదరు మెమోను కొట్టేయాలని విజ్ఞప్తి చేశారు. పుష్ప -2 సినిమా తొక్కిసలాట తర్వాత స్వయంగా సీఎం అసెంబ్లీ వేదికగా బెనిఫిట్ షోలకు అనుమతివ్వబోమన్నారని చెప్పారు. అందుకు విరుద్ధంగా బెనిఫిట్ షో అని కాకుండా స్పెషల్ షో పేరిట తెల్లవారుజామున 4 గంటలకు అనుమతిచ్చారన్నారు. అసెంబ్లీ వేదికగా శాసన వ్యవస్థ జారీ చేసిన ఆదేశాలు కార్యనిర్వాహక వ్యవస్థకు తెలియకపోవడమేంటని.. హోంశాఖ ముఖ్య కార్యదర్శికి అసెంబ్లీలో చర్చల వివరాలు తెలియవా? అని ప్రశ్నించారు. రెండు వ్యవస్థల మధ్య ఉన్న ఈ దూరాన్ని హైకోర్టు సవరించాలని కోరారు. ప్రభుత్వ వైఖరికి విరుద్ధంగా మెమో జారీ అయిందన్నారు.

## ముక్కోటి దర్శనం

### వైకుంఠద్వార దర్శనానికి ఆలయాలకు క్యూ కట్టిన భక్తులు కిక్కిరిసిన యాదగిరిగుట్ట, భద్రాచలం గోవింద నామస్మరణతో పులకించిన భక్తజనం



హైదరాబాద్: వైకుంఠ ఏకాదశి వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన ఆలయాలలో నూ, ముఖ్యంగా వైష్ణవాలయాలలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకుని విష్ణుమూర్తిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయాల దగ్గర బారులు తీరారు. యాదగిరి గుట్టలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ మహావిష్ణువును దర్శించు కుంటే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ క్ర మంలోనే శుక్రవారం యాదగిరిగుట్టలో ఉదయం నుంచే యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనానికి భక్తజనం పోటెత్తారు. ఉదయం 5 గంటల 28 నిమిషాలకు ప్రధానమయ్యే ఉత్తరద్వారం నుండి గరుడ వాహనంపై భక్తులకు లక్ష్మీనరసింహస్వా మి దర్శనమిచ్చారు. భద్రాచలంలో సరిగ్గా ఉద యం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి, ధర్మపురి ఆలయాలకు భక్తజనం పోటెత్తారు. వరంగల్‌లోని బట్టల బజార్ శ్రీ బాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో, హనుమకొండ రెవెన్యూ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో, చారిత్రక పద్మాక్షి, భద్రకాళి ఆలయాలలో పూజలు నిర్వహించారు. స్వర్ణగిరి ఆలయం లో స్వామివారి దర్శనానికి భారీగా భక్తులు తరలి వస్తుండడంతో ఆలయ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయానికి వస్తున్న భక్తులతో జాతీయ రహదారిపైన ట్రాఫిక్ జామ్ నెలకొంది.

### తిరుమలకు వివిఐపిల తాకిడి.. సింహాద్రి అప్పన్న దర్శనానికి ప్రముఖులు రాక

తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలకు భక్తులు పోటెత్తారు. సినీ రాజకీయ, వ్యాపార ప్రముఖులతో పాటు సామాన్యులు శ్రీవారి దర్శనానికి తరలివచ్చారు. ప్రోటోకాల్ ప్రముఖులకు అనుకున్న సమయం కంటే ముందే స్వామి దర్శనం కల్పించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి రామ్మోహన్ కుటుంబంతో సహా స్వామిని దర్శించుకున్నారు.
ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, మంత్రులు అనిత, పార్థసారథి, సవిత, రామానాయుడు, కొలుసు పార్థసారథి, సంధ్యారాణి, ఎపి ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీఎం రమేష్, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహా, ఎంఎల్‌సి, ఎంఎల్ఎలు పట్నం మహేందర్‌రెడ్డి, గంగుల కమలాకర్ తదితరులు స్వామివారి దర్శించుకున్నారు. టోకెన్ ఉన్న భక్తులను స్వామి దర్శనానికి అనుమతించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ కుటుంబంతో సహా స్వామిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి వేళ తిరుమలలో స్వామివారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం 3.45 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనంతో ఆ దేవ దేవుడిని దర్శించుకున్నారు. ఈరోజు నుంచి ఈ నెల 19వ తేదీ వరకు భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనాన్ని టిటిడి అధికారులు కల్పించారు. శుక్రవారం కావడంతో అర్చకులు శ్రీవారికీ ఏకాంతంగా అభిషేకాన్ని నిర్వహించారు. వైకుంఠ ద్వారా దర్శనం కోసం ప్రముఖులకు 4250 పాసులని మంజూరు చేశారు. ఉత్తర ద్వార దర్శనం వైకుంఠ ఏకాదశి సందర్భంగా సింహాచలం క్షేత్రంలో తెల్లవారుజామున ఉత్తర ద్వార దర్శనం వైభవపేతంగా ప్రారంభమైంది.. సింహాద్రి అప్పన్న స్వామి ఆలయ ఉత్తర గోపురంలో వైకుంఠనాథుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066